తిరుపతి - చిత్తూరు
తెలుగు జాతీయ దినపత్రిక వార్త

## దేవుని చెంత సేవకులుగా సేవలు

### -టిటిడి బోర్డుసభ్యులుగా ఇద్దరు ప్రమాణస్వీకారం



తిరుమల, సెప్టెంబర్ 13ప్రభాతవార్తప్రతినిధి:
శ్రీవేంకటేశ్వరస్వామి చెంత భక్తులకు సేవకులుగా సేవచేసే భాగ్యం కలగడం సంతోషమని ఇద్దరు బోర్డు సభ్యులు తెలిపారు. బోర్డులోసభ్యుడుగా నియమితులైన పారిశ్రామికవేత్త సుదర్శన్‌వేణు, ఎక్స్ అఫిషియోసభ్యుడిగా నియమితులైన దేవాదాయశాఖ కార్యదర్శి హరిజవహర్‌లాల్‌తో శనివారం ఉదయం టిటిడిఅదనపుఈఓ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి ప్రమాణస్వీకారం చేయించారు.

## తిరుమలలో లోక్‌సభస్పీకర్ ఓంబిర్లా



తిరుమల, సెప్టెంబర్ 13ప్రభాతవార్తప్రతినిధి:
జాతీయ మహిళా సాధికారత సదస్సులో పాల్గొనేందుకు శనివారం రాత్రి లోక్‌సభస్పీకర్ ఓంబిర్లా తిరుమలకు చేరుకున్నారు. ఆయనతోబాటు అసెంబ్లీ డిప్యూటీస్పీకర్ రఘురామ కృష్ణమరాజు వచ్చారు. టిటిడి అదనపు ఈఓ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, డిప్యూటీ ఈఓ భాస్కర్‌పుష్పగుచ్ఛాలతో స్వాగతం పలికారు.

### వైభవోపేతం...

## గణనాథుని పుష్పపల్లకిసేవ

### -పోటెత్తిన భక్తజనం



కాణిపాకం, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త:
కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామి దేవస్థానంలో జరుగుతున్న స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాల ప్రత్యేక ఉత్సవాలలో భాగంగా శనివారం పుష్పపల్లకిసేవను వైభవోపేతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శ్రీశ్రీమతి.కె. భాగ్యలక్ష్మమ్మ, చిగరపల్లె, ఎన్.దామోదర్‌నాయుడు మరియు కుటుంబసభ్యులు కాకర్లవారిపల్లె , కె.మోహన్‌నాయుడు అండ్ బ్రదర్స్, చిత్తూరు, కీ॥శే॥ఆర్. శేషాద్రి నాయుడు అండ్ బ్రదర్స్, వి.టి.రాజన్ బ్రదర్స్,తిరువణంపల్లె, ఎం.రామనాథం నాయుడు, తిరువణం పల్లె, జి.కృష్ణమనాయుడు అండ్ సన్స్, అడపగుండ్లపల్లె, ఎ.నరసింహారెడ్డి అండ్ సన్స్,అగరంపల్లె, కీ॥శే॥ఎం.రాజారెడ్డి అగరంపల్లె, కీ॥శే॥యం.శ్రీరాములురెడ్డి అగరంపల్లె, కీ॥శే॥యం.బాలకృష్ణారెడ్డి అండ్ కో చిత్తూరు, మొగిలీశ్వర ఏజన్సీస్, చిత్తూరు, జి.శేషయ్యనాయుడు అండ్ సన్స్ చిత్తూరు, బి. కుమరేం ద్ర చౌదరి, సి.ఎ.చిత్తూరు, యం.మనోహర్‌నాయుడు అండ్ బ్రదర్స్ అడపగుండ్లపల్లె, జి.ఆంజనేయులు నాయుడు అండ్ సన్స్ చింతగుంపలపల్లెలు ఉభయదారులుగా వ్యవహరించారు. ఈమేరకు ఉభయదారులు ఉదయం వరుస ఉభయం తీసుకురాగా ఆలయంలో స్వామివారి మూలవిరాట్‌కు ఘనంగా ప్రత్యేక అభిషేకాలు నిర్వహించి చందనాలంకారం చేసి వివిధరకాల పుష్పాలతో చూసేందుకు వెయ్యి కళ్ళు చాలవన్నట్లు అలంకరి ంచి ప్రత్యేక పూజలు చేసి ధూపదీప నైవేద్యాలను సమర్పించి భక్తులకు దర్శనం కల్పించారు. తిరిగి రాత్రి సిద్ధి, బుద్ధి సమేత గణనాధుని ఉత్సవమూర్తులను అలంకార మండపంలోవుంచి వేదపండితుల మంత్రోచ్చారణ నడుమ అర్చకులు శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించారు. భారీ ఎత్తున ఏర్పాటు చేసిన ప్రత్యేక పుష్పపల్లకిపై స్వామి అమ్మవార్ల ఉత్సవమూర్తులను అధిష్టింపజేసి మరోమారు ప్రత్యేకపూజలు నిర్వహించారు. కాణిపాకం పురవీధుల గుండా ఉభయ దేవేరులతో కలసి స్వామివారు ఊరేగుతూ భక్తులను కటాక్షించారు. అశేష భక్తజనంతో కాణిపాకం పోటెత్తింది.కార్యక్రమంలో ఈఓ పెంచల కిషోర్, డిప్యూటీ ఈఓ సాగర్‌బాబు,ఏఈఓ రవీంద్రబాబు, సూపరెండెంట్‌లు శ్రీధర్‌బాబు, కోదండపాణి, టెంపుల్ ఇన్స్‌పెక్టర్‌లు బాలాజినాయుడు, చిట్టిబాబు, ఆలయ మాజీ ఛైర్మన్ మణినాయుడు,సర్పంచ్ శాంతిసాగంరెడ్డి, మాజీ సర్పంచ్ మదుసూధన్‌రావులతో పాటు ఆలయ, ఉత్సవ ఉభయదారులు, వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు పాల్గొన్నారు.

# ఒంటరి ఏనుగు బీభత్సం

### అటవీశాఖ అధికారికి తీవ్రగాయాలు..

పలమనేరు, గంగవరం, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త : కౌండిన్య అభయారణ్యం నుండి పలమనేరు, గంగవరం మండల కేంద్రంలోనికి చొరబడిన ఓ ఒంటరి ఏనుగు సుమారు 6 గంటల పాటు ప్రజలను గజగజలాడించింది. విధి నిర్వహణలో ఉన్న అటవీ శాఖ అధికారి సుకుమార్‌పై దాడి చేసి తీవ్రంగా గాయ పరచింది. పలమనేరు పట్టణ పొలిమేరలో గల ఆంజనేయ స్వామి ఆలయం వైపు నుండి గంగవరం మండల కేంద్రం వంతెన వరకు ఒంటరి ఏనుగు రెండు కిలోమీటర్ల మేరకు ఉన్న ఆరు గ్రామాల ప్రజలతో పాటు గంగవరం నుండి చిత్తూరు,మదనపల్లె వైపు వెళ్లే వాహన దారులను ఒంటరి ఏనుగు గజగజ వణికించింది.శనివారం తెల్లవారు జామున గంగవరం సమీపంలోని ఓ చెరువులో ఒంటరి ఏనుగు ఉండడం పాదచారులు గుర్తించారు. .విషయం తెలుసుకున్న పలమనేరు అటవీశాఖ అధికారి నారాయణ,గంగవరం అర్బన్ సిఐ ప్రసాద్,పలమనేరు ఎస్ఐ లోకేష్‌రెడ్డి వారి వాహనాలతో సైరన్‌ను మోగిస్తు బాణా సంచాలు పేలుస్తూ,మరోవైపు ప్రజలు అరుపులు కేకలతో ఒంటరి ఏనుగును అడవిలోకి మళ్ళించడానికి ప్రయత్నించినా ఒంటరి ఏనుగు ఎలావెళ్ళాలో తెలియక ఎటువైపు పడితే అటు వైపు వెళ్తూ.. ఇళ్ళపై, ప్రజలపై, దుకాణాలపై, పంట పొలాలపై దాడులకు పాల్పడింది.ఈ నేపథ్యంలో విధి నిర్వహణలో



ఉన్న అటవీశాఖ సెక్షన్ ఆధికారి సుకుమార్‌పై ఒంటరి ఏనుగు హఠాత్తుగా దూసుకుపోవడంతో ఆయ న తీవ్రంగా గాయపడ్డారు.గాయపడ్డ సుకుమార్‌ను అధికారులు వెంటనే పలమనేరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం తిరుపతి రుయాకు తరలించారు.ఇక చిట్ట చివరగా గంగవరం వంతెన నుండి గంటావూరు వంతెన వరకు సర్వీసు రోడ్డు మీదుగా ఒంటరి ఏనుగును అడవిలోకి మళ్ళించడానికి ప్రయత్నించడంతో ఓ లేగదూడపై దాడి చేయడంతో లేగదూడ మృత్యవాతపడింది.ఎట్టకేలకు 6 గంటల పాటు శ్రమించి ఒంటరి ఏనుగును మధ్యాహ్నం 12గంటలకు అధికారులు,సిబ్బంది తీవ్రస్థాయిలో కృషిచేసి గంటావూరు, మన్నారునాయని పల్లె, చిన్నూరు, నడిమిపల్లె,రొంటకుంట్ల,పాతూరు,గంగవరం గ్రామాల



ప్రజలతో పాటు పలమనేరు పట్టణం,చుట్టు ప్రక్కల గ్రామాల నుండి వచ్చిన సందర్శకుల ఆరుపులు కేరింతలు,ఈలలు మధ్య ఏనుగు అడవిలోనికి వెళ్లిపోవడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు.

**ఉదయం గజరాజు హల్‌చల్ -**
**12 గంటల అనంతరం కుంకీ ఏనుగుల రంగప్రవేశం :**

పలమనేరు,గంగవరం రెండు మండలాల ప్రజలను గజగజ వణికించిన ఒంటరి ఏనుగును సుమారు 6 గంటల పాటు అటవీశాఖ,పోలీసు అధికారులు తీవ్రంగా కృషి చేసి గంటావూరు సమీపంలో గల అంజనేయ స్వామి ఆలయం వద్ద అటవీ ప్రాంతంలోనికి మదపుటేనుగును ఎట్టకేలకు మళ్ళించారు.తిరిగి మళ్ళీ ఒంటరి ఏనుగు అరణ్యం నుండి జనారణ్యంలోనికి ఏప్పుడు వస్తుందో అంటు ఆందోళన చెంది ఒంటరి ఏనుగుని అదుపు చేయడానికి పలమనేరు రూరల్ మండలం సముద్రపల్లె వద్ద ఏర్పాటు చేసినా కుంకీ ఏనుగుల స్థావరం నుండి కుంకీ ఏనుగులను వాహనాల ద్వారా గంటావూరు సమీపంలోని అటవీ ప్రాంతం వద్దకు తరలించి మరో సారి ఏనుగులు జనారణ్యంలోనికి రాకుండా చర్యలు తీసుకుంటునట్లు అటవీ శాఖ సబ్ డిఎఫ్ఓ వేణుగోపాల్,పలమనేరు అటవీశాఖ అధికారి నారాయణ తెలిపారు.

### చిత్తూరు ప్రభుత్వాసుపత్రి డాక్టర్లపై

## మందుబాబుల దాడి



- అర్థరాత్రి వచ్చి గాయంకు వైద్యం చేయాలని బెదిరించిన మద్యం వీరులు
- డాక్టర్లకు మందుబాబులకు మధ్య తీవ్ర వాగ్వివాదం
- దాడిని నిరసిస్తూ ఆసుపత్రి ఎదుట వైద్యుల నిరసన
- 6 మంది నిందితులపై కేసు నమోదు చేసిన టుటౌన్ పోలీసులు

చిత్తూరు, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త:
చిత్తూరు ప్రభుత్వ అపోలో ఆసుపత్రి అత్యసర విభాగంలో వైద్య సేవలు అందిస్తున్న వైద్యులపై శుక్రవారం అర్థరాత్రి మందు బాబులు దాడికి పాల్పడ్డారు. చేతికి గాయమై అర్థరాత్రి చికిత్స చేసుకోవడానికి వచ్చిన వ్యక్తులు తమకు మెరుగైన చికిత్స చేయాలని డాక్టర్లతో వాగ్వివాదంకు దిగారు. ఆపై ఒక డాక్టర్‌పై దాడి చేశారు. డాక్టర్లపై దాడిని నిరసిస్తూ చిత్తూరు ప్రభుత్వ అపోలో ఆసుపత్రిలో శనివారం వైద్యులు, ఆసుపత్రి సిబ్బంది నిరసనకు దిగారు. టుటౌన్ ఇన్స్‌పెక్టర్ నెట్టికంఠయ్య ఆసుపత్రిలో వైద్యులపై దాడి చేసిన ఆరు మందిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. వివరాలిలా వున్నాయి. చిత్తూరు నగర పరిధిలోని ఆర్టీసీ-1 డిపో పరిసరాల్లో శుక్రవారం రాత్రి వినాయక నిమజ్జన కార్యక్రమం జరిగింది. ఈ వినాయక నిమజ్జన కార్యక్రమంకు వెళ్ళిన మొగిలీశ్వర్ చేతికి గాయం అయ్యింది. మొగిలీశ్వర్‌ను చికిత్స నిమిత్తం అతని స్నేహితులు షరీఫ్, లోకేష్, యశ్వంత్, వినేష్, సందీప్‌లు ఆసుపత్రికి వచ్చారు. ఈ క్రమంలో అత్యవసర విభాగంలో విధి నిర్వహణలో వుండి వైద్య సేవలు చేస్తున్న డాక్టర్ రక్షిత్, డాక్టర్ సరన్, డాక్టర్ యోగేష్‌లతో మొగిలీశ్వర్ అతని స్నేహి తులు వాగ్వివాదంకు దిగారు. మొగిలీశ్వర్ అతని స్నేహితులు ఆసుపత్రిలో విధి నిర్వహణలో వున్న వైద్యులను అసభ్య పదజాలంతో దూషణలు చేసి తమకు సరైన వైద్యం చేయకుంటే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తోందని వైద్యులను హెచ్చరిం చారు. ఈ క్రమంలో మొగిలీశ్వర్ విధి నిర్వహణలో వున్న డాక్టర్ రక్షిత్‌పై శారీరక దాడి చేసి చేతులతో కొట్టి గాయాలు కలిగించాడు. అక్కడితో సంఘటన సర్దుమణిగిందని భావిస్తుండగా మళ్ళీ మొగి లీశ్వర్ అతని స్నేహితులు అక్కడికి వచ్చి అత్యవసర సేవల గది ఎదుట డాక్టర్ రక్షిత్, డాక్టర్ జి.మనోజ్‌కుమార్, డాక్టర్ మోహన్‌లు చర్చించుకుంటుండగా రాళ్ళు రువ్వి మరోసారి డాక్టర్ రక్షిత్‌పై దాడి చేశారు. ప్రభుత్వ ఆసుపత్రిలో విధి నిర్వహణలో వున్న డాక్టర్లపై మందు బాబులు దాడికి పాల్పడిన సంఘటన ఆసుపత్రి వైద్యులు, సిబ్బందిని కలవరపెట్టింది. డాక్టర్లపై దాడి చేసిన నిందితులను సత్వరం అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది ఆసుపత్రి ఎదుట పెద్ద ఎత్తున నిరసనకు దిగారు. ఈ మేరకు డాక్టర్ జి.మనోజ్‌కుమార్ శనివారం ఉదయం 10 గంటలకు చిత్తూరు టుటౌన్ పోలీస్ స్టేషన్‌కు వెళ్ళి డాక్టర్ రక్షిత్‌పై జరిగిన దాడిపై ఫిర్యాదు చేశారు. దీంతో రంగంలోకిదిగిన టుటౌన్ ఇన్స్‌పెక్టర్ నెట్టికంఠయ్య ప్రభుత్వ ఆసుపత్రి చేరుకుని సంఘటనపై విచారణ చేపట్టారు. సిసి ఫుటేజ్‌లు పరిశీలించి నిందితులను గుర్తించారు. ఈ మేరకు డాక్టర్లపై దాడికి పాల్పడిన ఆరు మందిలో ఒక నిందితుడిని టుటౌన్ పోలీసులు అరెస్టు చేశారు. మరో ఐదు మంది నిందితులు పరా రీలో వున్నారు. వీరిని సైతం త్వరలో పట్టుకుని అరెస్టు చేస్తామని టుటౌన్ ఇన్స్‌పెక్టర్ నెట్టికంఠయ్య పేర్కొన్నారు.

## ఎస్పీ మణికంఠ చందోలు బదిలీ

### - నూతన ఎస్పీగా తుషార్ దూడి నియామకం



బదిలీపై వెళ్తున్న ఎస్పీ మణికంఠ చందోలు నూతన ఎస్పీగా నియమితులైన తుషార్ దూడి

చిత్తూరు, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త:
చిత్తూరు జిల్లా ఎస్పీ మణికంఠ చందోలు బదిలీ అయ్యారు. అలాగే చిత్తూరు జిల్లా నూతన ఎస్పీగా తుషార్ దూడి నియమితులయ్యారు. 2018 ఐపిఎస్ బ్యాచ్‌కు చెందిన తుషార్ దూడి గతంలో గ్రేహౌండ్స్ అసాల్ట్ కమాండర్, చింతపల్లి అదనపు ఎస్పీ, అల్లూరి సీతారామరాజు జిల్లా అడ్మిన్ ఎఎస్పీలుగా విధులు నిర్వర్తించారు. ఆపై పదోన్నతి లభించడంతో తుషార్ దూడి వైఎస్ఆర్ కడప జిల్లా, గుంటూర్ అర్బన్, గుంటూరు, బాపట్ల జిల్లాల ఎస్పీగా విధులు నిర్వర్తించారు. ప్రస్తుతం ఎస్పీ తుషార్ దూడి చిత్తూరు జిల్లా ఎస్పీగా బదిలీ కావడంతో ఆయన రెండు రోజుల్లో బాధ్యతలు స్వీకరించనున్నారు. అలాగే 2024 ఏప్రిల్‌లో చిత్తూరు జిల్లా ఎస్పీగా నియమితులైన మణికంఠ చందోలు జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణతో పాటు పోలీసు సిబ్బందికి ప్రభుత్వం తరపున రావాల్సిన ప్రయోజనాల కోసం చిత్తశుద్ధితో విధులు నిర్వర్తించి మంచి పేరు తెచ్చుకున్నారు. చిత్తూరు జిల్లా పోలీసు శాఖ సాంకేతిక పరిజ్ఞానం వినియోగించుకోవడంలో ఆరితేరిన శాఖగా తీర్చిదిద్దడానికి ఎస్పీ మణికంఠ శ్రమించారు. జిల్లాలో ఇళ్ళ వద్ద దొంగతనాలను పూర్తి స్థాయిలో కట్టడి చేయడానికి 18 వేల స్మార్ట్ లాక్స్‌ను ఎస్పీ మణికంఠ అమర్చగలిగారు. అలాగే సిసి కెమెరాలతో ఎలాంటి నిందితులను అయిన పట్టుకోవచ్చునని నమ్మిన ఎస్పీ మణికంఠ చందోలు జిల్లా వ్యాప్తంగా పలు నగరాలు, పట్టణాలు, మండల కేంద్రాలు తదితర ప్రాంతాల్లో 5 వేల సిసి కెమెరాలను అమర్చగలిగారు. ఎస్పీ మణికంఠ చందోలు ఇటీవల మినీ ఫాల్కాన్ వ్యానును ప్రారంభించారు. సైబర్ క్రైమ్ నేరాలను కట్టడి చేయడంతో పాటు ఫ్యామిలీ కౌన్సెలింగ్ సెంటర్లను ఏర్పాటు చేసి కుటుంబ తగాదాలను పరిష్కరించడానికి ప్రత్యేక శ్రద్ధ వహించారు. చిత్తూరు జిల్లా నుండి బదిలీ అయిన ఎస్పీ మణికంఠ చందోలుకు ప్రభుత్వం ప్రస్తుతం ఎక్కడ పోస్టింగ్ ఇవ్వలేదు.

## ఎక్కడ పడితే అక్కడి బెల్ట్‌షాపులు

### - ఒక్క మద్యం బాటిల్‌పై రూ.30 నుండి రూ.50 అధికంగా విక్రయాలు

*గుడిపాల, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త:*
*మండల పరిధిలో వున్న అన్ని గ్రామాల్లో మద్యం బెల్ట్‌షాపుల్లో విచ్చలవిడిగా మద్యం అమ్మకాలు జరుగుతున్నాయి. మద్యం షాపుల్లో విక్రయించాల్సిన ధరల కంటే బెల్ట్ షాపుల్లో ఒక్క మద్యం బాటిల్‌పై రూ.30 నుండి రూ.50 వరకు ఎక్కువ ధరతో బెల్ట్ షాపుల నిర్వాహకులు మందుబాబులకు మద్యం విక్రయించి సునాయాసంగా డబ్బులు ఆర్జిస్తున్నారు. ప్రభుత్వం లైసెన్సు ఖరారు చేసిన మద్యం షాపుల్లో మాత్రమే మద్యం అమ్మకాలు నిర్వహించాల్సి వుండగా మండల పరిధిలో ప్రతి గ్రామంలో విచ్చలవిడిగా ఏర్పాటు చేసిన బెల్ట్ షాపుల్లో మద్యం లభిస్తున్నప్పటికీ ఎక్సైజ్ శాఖ నుండి ఎలాంటి స్పందన కన్పించడం లేదు. ఎక్సైజ్ అధికారులు బెల్ట్ షాపుల నిర్వాహకులను పట్టుకోకపోవడంతో గ్రామాల్లో బెల్ట్ షాపుల సంఖ్య ఎక్కువ అవుతోంది. గుడిపాల మండలానికి ప్రభుత్వం రెండు మద్యం షాపులను కేటాయించింది. మద్యం షాపుల్లో మద్యం విక్రయాలను రెట్టింపు చేసుకోవాలనే లక్ష్యంగా మద్యం షాపుల యాజమానులు ప్రతి గ్రామంలో బెల్ట్ షాపులకు విచ్చలవిడిగా మద్యం సరఫరా చేస్తున్నారు. మద్యం షాపుల్లో బెల్ట్‌షాపుల నిర్వాహకులకు ఒక్క బాటిల్‌పై రూ.10 ఎక్కువ తీసుకుని మద్యం విక్రయిస్తుంటే బెల్ట్ షాపుల నిర్వాహకులు వారి గ్రామాల్లో ఒక్క బాటిల్‌పై రూ.30 నుండి రూ.50 ఎక్కువ తీసుకుని మందుబాబులకు మద్యం విక్రయాలు చేస్తున్నారు. ఒకవైపు షాపు యాజమానులకు ఒక బాటిల్‌పై రూ.10 సునాయాసంగా లాభం వస్తుండటంతో ప్రతి గ్రామంలోని అడిగిన ప్రతి బెల్ట్ షాపుకు పెద్ద మొత్తంలో మద్యంను షాపు యాజమానులు సరఫరా చేస్తున్నారు. ప్రభుత్వం కేటాయించిన మద్యం షాపుల్లో నిర్ణీత సమయాల్లో మాత్రమే మందుబాబులకు మద్యం అందుబాటులో వుండగా బెల్ట్ షాపుల్లో మాత్రం 24 గంటలు మద్యం అందుబాటులో వుంటుండటంతో గ్రామాల్లోని మందుబాబులు మద్యం దుకాణాలకు వెళ్ళకుండా బెల్ట్‌షాపుల్లోని ఎక్కువ ధరలు పెట్టి మద్యం కొనుగోలు చేస్తున్నారు. ఈ వ్యవహారంపై ఎక్సైజ్ శాఖ దృష్టి సారించి పల్లెల్లో విచ్చలవిడిగా నిర్వహిస్తున్న మద్యం బెల్ట్‌షాపులపై చర్యలు తీసుకుని గ్రామాల్లో మద్యం ఏరులై పారకుండా చూడాల్సిన బాధ్యత వుంది.*

## యుద్ధ ప్రాతిపదికపై శివం టు శివం రోడ్డు పనులు

### శివరాత్రి లోపల పూర్తి చేయటానికి పరుగులు



శ్రీకాళహస్తి, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త
శ్రీకాళహస్తీశ్వరాలయం చేపట్టిన శివం టు శివం రోడ్డు పనులు శరవేగంగా యుద్ధ ప్రాతిపదికపై సాగుతుంది. సమస్యగా మారిన ఆనకట్ట వద్ద వంతెన నిర్మాణానికి సంబంధించి మూడు శ్లాబులు వేయాల్సి ఉండగా ఒరెండు పూర్తి చేసారు. మరో శ్లాబ్ వేయాల్సి ఉంది. ఈ పనులను కూడా వేగంగా నిర్వహిస్తున్నారు.అయితే ఎన్‌హెచ్ 71 నుంచి చెంబేడు కాలువ వరకు పనులు అక్టోబర్ నాటికి పూర్తి చేయుటకు సిద్ధం చేస్తున్నారు. ఇప్పటికే ఇక్కడ మట్టి పనులు యుద్ధ ప్రాతిపదికపై పూర్తి చేస్తున్నారు.అయితే బ్యూటిఫికేషన్‌లో భాగంగా రామసేతు వంతెన నుంచి చెంబేడు కాలువ వరకు నదిలో రిటైన్ వాల్ నిర్మించి దానిపైన సిసి పేవమెంట్ చేయాల్సి ఉంటుంది. అయితే ఇక్కడ తూర్పు పడమర రెండు వైపుల గోడ నిర్మించాల్సి ఉంది. దాంతో నవంబర్ డిసెంబర్ నెలల్లో నదికి వరద రావటం జరుగుతుంది. దాంతో పనుల నిర్వహణకు అటంకం అవుతుందేమోనని కాంట్రాక్టర్ సదిగ్ధంలో ఉన్నారు. ఇక్కడ బ్యూటిఫికేషన్‌లో భాగంగా సీనరిస్ స్పాట్‌లను ఏర్పాటు చేయాలని శాసనసభ్యుడు సుధీర్‌రెడ్డి సూచించారు. దాంతో దేవాదాయశాఖ అనుమతి లభించాల్సి ఉంది.

**పూర్తి అయితే ఇక ట్రాఫిక్ చింతే ఉండదు:**

శివం టు శివం రోడ్డు నిర్మాణం శివరాత్రి లోపల పూర్తి అయితే పట్టణంలో ట్రాఫిక్ సమస్యే ఉ ండదు. కారణం ఈ రోడ్డు నుంచి పలు చోట్ల అప్రోచ్‌మెంట్ రోడ్డు ఏర్పాటు చేస్తున్నారు. ఇరిగేషన్ కార్యాలయం వద్ద ఓ అప్రోచ్ రోడ్డును వదలి పెడుతున్నారు. దీంతో ముత్యాలమ్మగుడి, బహదూరుపేటలకు వెళ్ళాల్సిన వారు రామసేతు వంతెన నుంచి వెళ్ళ వచ్చు., అలాగే పాత శ్మశాన వాటికకు తూర్పున మరో అప్రోచ్ రోడ్డును వదలి పెడుతున్నారు. దాంతో విఎంపల్లి, బహదూరుపేట,చర్చి వరకు వెళ్ళాల్సిన వారు పట్టణంలో టచ్ కాకుండా వెళ్ళ వచ్చు. ఇక ఈ రోడ్డు మీద నుంచి ఆలయానికి వచ్చిన వారు సరసరి నెల్లూరు,విజయవాడకు వెళ్ళాల్సిన వారు ఎన్‌హెచ్ 71కి చేరుకోవచ్చు. ఇలా ఈ ప్రాజెక్టు బహుళార్థక ప్రాజెక్టుగా ఉపయోగపడగలదని భావిస్తున్నారు.

## తిరుపతి ఎస్పీగా మళ్ళీ సుబ్బరాయుడుకే అవకాశం !

### -పోలీసింగ్ పటిష్టం దిశగా అడుగులు
### -ప్రజలతో మమేకమై పోలీస్‌శాఖకు మంచిపేరు

తిరుపతి, సెప్టెంబర్ 13ప్రభాతవార్త:



తిరుపతి జిల్లా ప్రాధాన్యత... ఇక్కడి ప్రజలు, యాత్రికుల భద్రతకు మరింత పటిష్టంగా పోలీసింగ్‌ను అమలుచేసే దిశగా అడుగులు వేసేలా నూతన జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు వ్యూహాత్మకంగా పనిచేయునున్నారు. జిల్లాలో అత్యుత్తమ పోలీసింగ్‌ను అమలుచేసి పోలీస్‌శాఖ ప్రతిష్టను ఇనుమడింపజేయడంతోబాటు ప్రభుత్వానికి మంచి పేరు తీసుకువచ్చే దిశగా కొత్త ఒరవడితో విధులు నిర్వర్తించడానికి సిద్ధం కానున్నారు. ఇదీ రానున్న తిరుపతి జిల్లా నూతన ఎస్పీ లంకెల సుబ్బరాయుడు ఆలోచన. పోలీస్‌శాఖలో అందరూ ఊహించినట్లే తిరుపతి జిల్లాకు మళ్ళీ నూతన ఎస్పీగా సుబ్బరాయుడు నియమితులయ్యారు. ఇక్కడ పనిచేస్తున్న వి.హర్షవర్ధన్‌రాజు ప్రకాశం జిల్లా ఎస్పీగా బదిలీ అయ్యారు. రాష్ట్రంలో 14మంది ఐపిఎస్ అధికారుల బదిలీల్లో తిరుపతి ఎస్పీ బదిలీ, ఆ స్థానంలో మళ్ళీ సిఎంకు విశ్వాసపాత్రుడైన సుబ్బరాయుడు రెండవసారి అవకాశం కల్పించారు. శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసింగ్ విధానం బలోపేతం చేయడం, నేరాల నియంత్రణకు సాంకేతిక వినియోగంపై ప్రత్యేక దృష్టి సారించనున్నారు.గతంలో జరిగిన తప్పిదాలకు అవకాశం లేకుండా పోలీసు శాఖలో పనితీరును మెరుగుపరిచే దిశగా కార్యాచరణ రూపొందించనున్నారు. శనివారం బదిలీల్లో సుబ్బరాయుడు తిరుపతికి పోస్టింగ్ ఇచ్చారు. గతంలోనే తెలంగాణారాష్ట్రం నుండి ఇంటర్‌కేడర్‌లో మూడేళ్ళ డిప్యూటేషన్‌పై రాష్ట్రానికి వచ్చిన ఈయనకు 2024 జూలై 16న తిరుపతి ఎస్పీగా బాధ్యతలు చేపట్టారు. ఆ తరువాత 2025 జనవరిలో జరిగిన తిరుపతిలో తొక్కిసలాటతో ఆయన బదిలీ అనివార్యమైంది.

## భారత్ శక్తి యువతే

- అన్ని రంగాలలో యవత రాణిస్తోంది
- దిగుమతుల స్థాయి నుంచి ఎగుమతుల స్థాయి భారత్ దూసుకుపోతోంది
- ఎన్ఎస్ఏపీ సభ్యులు సతీష్ రెడ్డి



తిరుపతి విద్య, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త:
భారత దేశంలో యువత ఆధునిక సాంకేతి విజ్ఞానాన్ని విరివిగా వినియోగించుకుంటూ ప్రపంచ దేశాలను శాసించే స్థాయికి ఎదుగుతోందిని నేషనల్ సెక్యూరిటీ అడ్వైజరీ బోర్డు సభ్యులు,ఏపీ ప్రభుత్వ సలహాదారు డాక్టర్ జి సతీష్ రెడ్డి పేర్కొన్నారు.శనివారం స్థానిక కరకంబాడి రోడ్డులోని శ్రీరామ ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్థులకు మోటివేషన్ కార్యక్రమంలో భాగంగా జరిగిన ఇన్స్పైరింగ్ మైండ్స్ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథి విచ్చేసి విద్యార్థుల నుద్దేశించి ప్రసంగించారు.ఆయన మాట్లాడుతూ భారతదేశం అత్యంత శక్తివంత దేశంగా గుర్తింపబడడానికి కారణం మన దేశంలో మెరుగైన విద్య అవకాశాలు పెరగడం, నూతన ఆవిష్కరణలకు ప్రభుత్వం వైపు నుండి ఆదరణ లభించడం, పరిశోధకుల లక్ష్యాలకు అనుగుణంగా ప్రభుత్వాల చేయూతతో నేడు అన్ని రంగాలలో భారతదేశం విజయవంతంగా ముందుకు వెళుతుందన్నారు.ఆయుధాలను దిగుమతి చేసుకునే స్థాయి నుండి ఎగుమతులు చేసే స్థాయికి భారత్ ఎదగడం గర్వకారణమన్నారు.దేశంలో జరుగుతున్న పరిశోధనల వివరాలను, పరిశోధనల వలన ఎలాంటి లక్ష్యాలు భారతగణనీయంగా పెరిగాయని,దీంతో ప్రతి ఏడు 15 లక్షల మంది ఇంజనీరింగ్ విద్యార్థులు వివిధ కళాశాల నుండి పట్టాలు పొంది ఉన్నత స్థాయిలో 90 శాతం మంది ఉద్యోగాలు సాధిస్తున్నారని తెలిపారు.గతం కంటే నేడు ఇంజనీరింగ్ విద్యకు చాలా తేడా ఉందని,నూతన పరిశోధనలు,ఉన్నత విద్యలో కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన విద్యా ఆవిష్కరణలు సత్ఫలితాలను ఇస్తున్నాయన్నారు. ఆయా ప్రాంతాల్లోని విద్యార్థులకు పరిశోధనల పట్ల ఆసక్తిని పెంపొందించడానికి ఇంక్యుబేషన్ సెంటర్లను ప్రారంభించడం జరిగిందన్నారు. వీటి ఫలితంగా ప్రపంచంలో ఎక్కడా లేని నూతన ఆవిష్కరణ చేయాలన్న సంకల్పం భారత విద్యార్థుల్లో ఏర్పడిందన్నారు. ఇందుకు అనుగుణంగా దేశవ్యాప్తంగా ఉన్న వివిధ రంగాలకు సంబంధించి పరిశోధనలు జరపడానికి ఔత్సాహిక పరిశోధకులకు ప్రభుత్వం తగినన్ని నిధులు మంజూరు చేసి ప్రోత్సహిస్తోందన్నారు. రాబోయే రోజుల్లో ప్రపంచంలోని స్కిల్ వర్కర్ల శాతంలో 40 శాతం మంది భారత యువతే ఉంటారన్నారు. అతిపెద్ద ఆర్థిక దేశంగా రాబోయే రోజుల్లో ప్రపంచం ముందు భారతదేశం ఆవిష్కృం కానుందని చెప్పారు. డీఆర్డీఓకు సంబంధించి భారత యువత తీసుకువచ్చిన నూతన ఆవిష్కరణలను విద్యార్థులకు వివరించారు.

**- ఉన్నత లక్ష్యంవైపు యువత అడుగులు పడాలి**

కళాశాల ఛైర్మన్ మన్నెం రామిరెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల ఆలోచన శక్తి పెంచుకోవాలన్నారు.సమయం చాలా విలువైనదని,ఉన్నత లక్ష్యాలను ఎంపిక చేసుకుని ఆదిశగా విద్యార్థులు శ్రమించాలన్నారు.డాక్టర్ సతీష్ రెడ్డి జీవితం ప్రతి విద్యార్థికి ఆదర్శనీయమన్నారు. అనంతరం డాక్టర్ జి సతీష్ రెడ్డిని కళాశాల యాజమాన్యం ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో కళాశాల అకడమిక్ డైరెక్టర్ మన్నెం అరవిందుకుమార్ రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ వాసు, అధ్యాపకులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## నిత్యాన్నదాన పథకానికి లక్ష విరాళం

**కాణిపాకం, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త:**



కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామివారి దేవస్థానంలో అమలవుతున్న శాశ్వత నిత్యాన్నదాన పథకానికి ఓ భక్తుడు లక్ష రూపాయలను విరాళంగా అందజేశారు. ఈమేరకు ఈమేరకు అగరంపల్లెకు చెందిన ప్రసాద్‌రెడ్డి అనే భక్తుడు నిత్యాన్నదాన పథకానికి 1,00,116 రూపాయలను డీడీ ద్వారా విరాళంగా అందజేశారు. దాతలు విరాళ మొత్తాన్ని ఆలయ ఈఓ కె.పెంచల కిషోర్‌కు అందజేశారు. దాతలకు ఆలయ సం ప్రదాయం ప్రకారం స్వామివారి ప్రత్యేక దర్శనం కల్పించి తీర్థ, ప్రసాదాలను అందజేశారు.ఈకార్యక్రమంలో దాత కుటుంబసభ్యులు పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో ఆలయ సూపరెండెంట్ వాసు, టెంపుల్ ఇన్స్‌పెక్టర్ బాలాజినాయుడు, దాత కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

## గణనాధుని దర్శించుకున్న కర్నాటక హైకోర్టు న్యాయమూర్తి

**కాణిపాకం, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త:**



కర్నాటక రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బసవరాజా శనివారం కుటుంబసమేతంగా కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ దర్శనార్థం వచ్చిన వారికి ఆలయ ఈఓ కె.పెంచల కిషోర్, అర్చకులు ఆలయ మర్యాదలతో రాజగోపురం వద్ద ఘనంగా స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం వారు స్వామివారి సేవలో పాల్గొన్నారు. వారికి వేదమంపడపంలో వేదపండితులు ఆశీర్వచనం చేసి స్వామివారి శేష వస్త్రాలను, ప్రసాదాలను అందజేశారు. వారి వెంట ఆలయ ఏఈఓ రవీంద్రబాబు, సూపరెండెంట్ వాసు, టెంపుల్ ఇన్స్‌పెక్టర్‌లు బాలాజినాయుడు, చిట్టిబాబు, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రెండున్నర టన్ను కూరగాయలు విరాళం

**కాణిపాకం, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త:**



కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామివారి ఆలయానికి ఓ భక్తుడు రెండున్నర టన్నుల కూరగాయలను శనివారం విరాళంగా అందజేశారు. ఈమేరకు బెంగుళూరు చెందిన వెంకట్ రెడ్డి అనే భక్తుడు దేవస్థానంలో భక్తుల సౌకర్యార్థం అమలు జరుగుతున్న అన్నదాన పథకానికి రెండున్నర టన్నుల కూరగాయలను విరాళంగా అందజేశారు. ఈకూరగాయలను అన్నదానం సూపరెండెంట్ బాలరంగస్వామికి అందజేశారు.దాతలకు ఆలయ సంప్రదాయం ప్రకారం స్వామివారి దర్శనం కల్పించి తీర్థ, ప్రసాదాలను అందజేశారు. ఈకార్యక్రమంలో దాత కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

## చౌడేశ్వరి దసరా ఉత్సవాల గోడపత్రిక ఆవిష్కర ణ

**పుంగనూరు సెప్టెంబర్ 13 ప్రభాతవార్త**

మండలం చదల్ల గ్రామంలో వెలసిన శ్రీ శ్రీ శ్రీ సప్తమాత్రిక సమేత చౌడేశ్వరి దేవి దసరా ఉత్సవాల గోడపత్రికలు శనివారం విడుదల చేశారు. ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు వేణు గోపాల్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం వైభవంగా జరుగుతున్న ఈ దసరా ఉత్సవాలు ఈ నెల 22 నుండి అక్టోబర్ 2 వరకు ఘనంగా నిర్వహిస్తారని తెలిపారు. ప్రతి రోజూ నిరంతరంగా అన్నదానం, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తామని ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి శివ కుమార్‌రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో నరేంద్రరెడ్డి,నారాయణ రెడ్డి,జయపాల్ రెడ్డి, వెంకట రమణ రెడ్డి,భాస్కర్ రెడ్డి, చంద్రమోహన్ రెడ్డి, వెంకటరెడ్డి, శంకర్ రెడ్డి, భాస్కర, అబ్బోదు , చిట్టి మరియు చదల్ల గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## రేషన్ స్మార్ట్ కార్డుల్లో తప్పుల సవరణకు ఛాన్స్

**- వార్డు..గ్రామ సచివాలయాల్లో రేపటి నుంచి అవకాశం !!**

**కుప్పం, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త**



గత వైఎస్సార్సీ ప్రభుత్వ హయాంలో పౌర సరఫరాల శాఖ ద్వారా లబ్దిదారులకు మంజూరు చేసిన రేషన్ కార్డుల స్థానంలో కూటమి ప్రభుత్వం కొత్తగా రేషన్ 'స్మార్ట్' కార్డులను ప్రభుత్వం లబ్దిదారులకు మంజూరు చేసిన విషయం విదితమే. ఈ నెల 1వతేది నుంచి చిత్తూరు జిల్లాలో రేషన్ స్మార్ట్ కార్డుల పంపిణీ మొదలైంది. ఆయా చౌక దుకాణాల డీలర్ల వద్ద నుంచి ప్రజలు కార్డులు పొందుతున్నారు. ఇదిలా ఉండగా ఎటిఎం కార్డు సైజులో ము ద్రించి ఉన్న ఈ స్మార్ట్ కార్డులో పలువురు లబ్దిదారులకు సంబంధించిన వివరాలు తప్పులుగా నమోదయ్యాయి. కుటుంబ సభ్యుల వివరాలు పొరబాటుగా ము ద్రించి వచ్చేశాయి. దీంతో ఇలా తప్పుగా వివరాలు నమోదైన కార్డుదారులకు ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. రేషన్‌కార్డుల్లో వివరాలు సరిదిద్దుకునేందుకు ప్రభుత్వం అవకాశం కల్పిస్తోంది. ఈనెల 15వతేదీ నుంచి వార్డు, గ్రామ సచివాలయాల్లో కార్డుల సంబంధించి నమోదైన వివరాలను సక్రమంగా నమోదు చేసుకునే వెసులు బాటు కల్పించింది. అదే విధంగా మిత్ర యాప్‌లో సైతం త్వరలోనే ప్రభుత్వం అందుబాటులో తేనున్నట్లు సమాచారం.

## బిజెపి అధ్వర్యంలో సేవా పక్షోత్సవాలు

**వి.కోట, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త**



భారతీయ జనతా పార్టీ అధ్వర్యంలో సేవా పక్షోత్సవాలు కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు జిల్లా ఇన్‌చార్జ్ రాచకొండ విశ్వనాథ్, జిల్లా ప్రధాన కార్యదర్శి విజయ్‌కుమార్ తెలిపారు. శనివారం స్థానిక ఓ ప్రైవేట్ మండపంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడారు. ఈనెల 17న ప్రధాని మోడీ జన్మదినం సందర్భంగా మండల కేంద్రాల్లో రక్తదాన శిబిరాలు ఏర్పాటుచేయనున్నారు. అలాగే 25న పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ జయంతి సందర్భంగా వైద్య శిబిరాలు ఏర్పాటుచేస్తామన్నారు. అక్టోబర్ 2న గాంధీ, లాల్ బహుదూర్ శా స్త్రి జయంతి సందర్భంగా ప్రభుత్వ కార్యాలయాల వద్ద స్వచ్ఛభారత్ కార్యక్రమాలు చేపట్టనున్నారు. ఈసందర్భంగా పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో ఐదు మండలాల అధ్యక్షులు, నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా మహ్మద్ ప్రవక్త జన్మదిన వేడుకలు

**వి.కోట, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త**



స్థానిక కృష్ణాపురం వద్ద ఉన్న సయ్యద్ అలీ పీరాన్ ఎడ్యుకేషన్ చారిటబుల్ ట్రస్ట్, దారుల్ ఉలూమ్, హజరత్ సయ్యద్ అలీ పీరాన్ ఖాదరీ అధ్వర్యంలో మహ్మద్ ప్రవక్త 1500వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ట్రస్టీ జుహూరో మాట్లాడుతూ మహ్మద్ ప్రవక్త సూచించిన శాంతి మార్గంలో ముస్లింలు పయనించాలన్నారు. ఈసందర్భంగా పెద్ద ఎత్తున అన్నదానం నిర్వహించారు. కార్యక్రమానికి తమిళనాడు, కర్ణాటక, ఆంధ్ర ప్రాంతాలనుంచి ముస్లిం సోదరులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. కార్యక్రమంలో సయ్యద్ ముజాహిద్, సయ్యద్ ఇస్మాయిల్, మౌలానా సలీముద్దీన్, న్యామతుల్లా, హెచ్‌ఎం మహ్మద్ అలీ, ట్రస్ట్ కార్యదర్శి రియాజ్ అహ్మద్, సల్మాన్ పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ ట్రస్ట్‌చే ఉచిత వైద్య శిబిరం

**వి.కోట, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త**



మండలంలోని గోనుమాకులపల్లి గ్రామంలో ఎన్టీఆర్ ట్రస్ట్ అధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. శిబిరంకు హాజరైన వారికి వివిధ రకాల వైద్య పరీక్షలను వైద్యులు నిర్వహించి ఉచితంగా మందులు, మాత్రలు పంపిణీ చేశారు. గ్రామంలో వైద్య శిబిరాలను ట్రస్ట్ తరపున ఏర్పాటుచేయడం పట్ల సిఎం చంద్రబాబునాయుడు, మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరికి రాష్ట్ర వేర్ హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ ఎంఎం రంగనాథ్ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో నేతలు ధీరజ్, విశ్వేశ్వరయ్య, ఈశ్వర్ పాల్గొన్నారు.

## పేకాట రాయుళ్లు అరెస్ట్

**పెద్దపంజాణి, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త**

మండలంలోని రాజుపల్లి సమీపంలో పేకాట ఆడుతున్న ఎనిమిది మందిని అరెస్ట్ చేసినట్లు ఎస్సై తెలిపారు. అర్ధకంక ప్రాంతంలో లోపల -బయట జూదం ఆడుతున్న ఎనిమిది మందిని అదుపులో తీసుకుని వారి నుంచి 16250రూ.ల నగదు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు చెప్పారు.

## లోక్‌అదాలత్‌లో కేసుల పరిష్కారం

**పెద్దపంజాణి, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త**

పెద్దపంజాణి పోలీస్‌స్టేషన్ పరిధిలో నమోదైన పలు కేసులను లోక్‌అదాలత్‌లో కక్షిదారులు పరిష్కరించుకున్నారు. తొమ్మిది గొడవల కేసులు, కర్ణాటక మద్యం అక్రమ రవాణా కేసులో ఇద్దరు మంది 43వేలు జరిమానా కట్టి పరిష్కరించుకున్నారు. అలాగే పదిమంది మద్యం సేవించి వాహనాలు నడిపిన వారు ఒక్కొక్కరు పదివేల వంతున , బహిరంగ మద్యం తాగిన వ్యక్తి వెయ్యి జరిమానా చెల్లించారు.

## గురజాల చెన్నకేశవులనాయుడుకు గౌరవ డాక్టరేట్

**చిత్తూరురూరల్, సెప్టెంబరు 13 ప్రభాతవార్త:**



చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ తండ్రి, జిజెఎం చారిటబుల్ ఫౌండేషన్ డైరెక్టరు గురజాల చెన్నకేశవుల నాయుడుకు బెంగళూరుకు చెందిన భరత్ వర్చువల్ యూనివర్శిటీ ఫర్ పీస్ అండ్ ఎడ్యుకేషన్ గౌరవ డాక్టరేట్‌ను ప్రదానం చేసారు. జిజెఎం చారిటబుల్ ద్వారా చేస్తున్న వివిధ రకాల సేవలను గుర్తించి శనివారం బెంగళూరులో జరిగిన కార్యక్రమంలో యూనివర్శిటీ ప్రతినిధులు డాక్టరేట్ పట్టాను, మెమోంటోను అందించారు. ఈ కార్యక్రమంలో మోహన్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల ఆరోగ్యం పట్ల సిఎం చంద్రబాబు ప్రత్యేక శ్రద్ధ - ప్రభుత్వ విప్ డా॥ కంచర్ల శ్రీకాంత్

**శాంతిపురం, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త**



కుప్పం నియోజకవర్గంలో ఉన్న పేద ప్రజల ఆరోగ్యం పట్ల సిఎం చంద్రబాబునాయుడు ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని ప్రభుత్వ విప్, కడ పిఎసి ఛైర్మన్ డా॥ కంచర్ల శ్రీకాంత్ పేర్కొన్నారు. శనివారం స్థానిక తెదేపా కార్యాలయంలో 39మంది లబ్దిదారులకు మంజూరైన 48.70లక్షల సిఎంఆర్‌ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రేమ్‌కుమార్, మున్సిపల్ అధ్యక్షుడు రాజ్‌కుమార్‌లతో కలసి పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కుప్పం ఏరియా ఆస్పత్రితో పాటు పదమూడు పిహెచ్‌సి కేంద్రాల పరిధిలో సంజీవని సేవలు అందుబాటులో ఉన్నాయన్నారు. ప్రజలు ఆరోగ్య రికార్డులు డిజిటల్ చేయడంతో పాటు వారికి అవసరమైన వైద్యాన్ని నిపుణులైన వైద్యులచే అందేలా సిఎం చంద్రబాబు చర్యలు చేపట్టారన్నారు. కార్యక్రమ ంలో టిటిడి బోర్డు సభ్యుడు వైద్యం శాంతారా ం, టిడిపి మండల అధ్యక్షుడు విశ్వనాథనాయుడు, నేతలు జనార్ధనరెడ్డి, ఉదయ్‌కుమార్,పిఎసిఎస్‌ఛైర్మన్ గోపాల్, మణి, చంద్ర, రమేష్, శేఖర్, గణేష్, శివ, రమేష్ పాల్గొన్నారు.

## ఘనంగా హిందీ బాషా దినోత్సవం

**శాంతిపురం, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త**



స్థానిక శ్రీ పరమహంస యోగానంద పాఠశాలలో హిందీ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.విద్యార్థులు హిందీ కవుల వేషధారణతో అలరించారు. ప్రిన్సిపాల్ ఆజాద్ హుసేన్, వైస్ ప్రిన్సిపాల్ పార్థీవులు మాట్లాడుతూ హిందీ భాష ప్రాధాన్యతను వివరించారు. మాతృభాషతో పాటు జాతీయ భాష హిందీని విద్యార్థులు నేర్చుకోవాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు షఫీ, ఇర్ఫాన్, నాగమణి, ఉదయరాణి, విద్యార్థులు పాల్గొన్నారు.

## కెసి ఆస్పత్రిచే ఉచిత వైద్య శిబిరం

**శాంతిపురం, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త**



కుప్పం కెసి మల్టీస్పెషాలిటీ ఆస్పత్రి ఛైర్మన్ డా॥ మంజునాథ్ అధ్వర్యంలో స్థానిక పరమహంస యోగానంద స్కూల్‌లో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈసందర్భంగా బిపి, షుగర్, ఇసిజి వంటి పరీక్షలను వైద్యులు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. విద్యార్థులకు సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో డా॥ కొ ండరెడ్డి, నోమిక, సిబ్బంది పాల్గొన్నారు.

## పేదలకు అండగా కూటమి ప్రభుత్వం

**- ప్రభుత్వ విప్ కంచర్ల శ్రీకాంత్**

**రామకుప్పం, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త**



పేద ప్రజలకు అండగా సిఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం నిలుస్తోందని ప్రభుత్వ విప్, కడ పిఎసి ఛైర్మన్ కంచర్ల శ్రీకాంత్ పేర్కొన్నారు. శనివారం స్థానిక మండల కార్యాలయంలో ఏనుగుల దాడులతో పంటలు నష్టపోయిన రైతులకు 3.21లక్షలు, ఆరోగ్యం సరిగ్గాలేని వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి కింద మంజూరైన 26.21లక్షల చెక్కులను ఆయన పంపిణీ చేశారు. కుప్పం నియోజకవర్గాన్ని ఆదర్శంగా చేసేందుకు సిఎం చంద్రబాబునాయుడు కృషి చేస్తూ కోట్ల రూపాయలు మంజూరు చేస్తున్నారన్నారు. రామకుప్పం మండలంలో ఎయిర్‌పోర్ట్ నిర్మాణంతో ఈ ప్రాంత దశదిశ తిరుగుతుందన్నారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు ఆనందరెడ్డి, నేతలు నరసిం హులు, మునస్వామి, ఆంజనేయరెడ్డి, రామూర్తి, సీతాపతి, కృష్ణానాయక్, చలపతి, గు ర్రప్ప, వెంకట రామగౌడు, మహ్మద్ రఫీ, గంట్లగౌడు, జయశంకర్, నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

## మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడిన వారికి జరిమానా

**చిత్తూరు, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త:**

చిత్తూరు ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడిన 29 మంది ద్విచక్ర వాహనదారులు ఒకొక్కరికి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఉమాదేవి 10 వేల రూపాయలు చెప్పున 2.90 లక్షల రూపాయల జరిమానా విధించారు. ట్రాఫిక్ ఇన్స్‌పెక్టర్ లక్ష్మీనారాయణ వివరాల మేరకు చిత్తూరు ట్రాఫిక్ పోలీసులు శుక్రవారం చిత్తూరు ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో విస్తృతంగా వాహనాల తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా మద్యం సేవించి వాహనాలు నడుపుతూ 29 మంది వాహనదారులు పట్టుబడ్డారు. వీరిని ట్రాఫిక్ ఇన్స్‌పెక్టర్ లక్ష్మీనారాయణ శనివారం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఉమాదేవి ఎదుట హాజరు పరిచారు. వీరు ఒకొక్కరికి 10 వేల రూపాయల చొప్పున జరిమానా విధిస్తూ జడ్జి ఉమాదేవి తీర్పు వెలువరించారు.

## ట్రాఫిక్ ఈ-చలానాల పేరిట బురిడీ

**- 50 శాతం డిస్కౌంట్ ఇస్తున్నట్లు తప్పుడు లింకులు షేర్**

**- ప్రజలు అప్రమత్తంగా వుండాలని ట్రాఫిక్ సిఐ హెచ్చరిక**

**చిత్తూరు, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త:**

ట్రాఫిక్ ఈ-చలానాల పేరిట ఆన్‌లైన్ మోసగాళ్ళు ప్రజలను బురిడీ కొట్టిస్తున్నారు. ట్రాఫిక్ ఈ-చలానాలకు 50 శాతం డిస్కౌంట్ ఇస్తున్నట్లు ఆన్‌లైన్ మోసగాళ్ళు తప్పుడు లింకులను సామాజిక మాధ్యమాల్లో షేర్ చేస్తున్నారు. ట్రాఫిక్ ఈ-చలానాలు పూర్తిగా ఫేక్ న్యూస్ అని, ప్రజలు ఎట్టి పరిస్థితుల్లోను 50 శాతం డిస్కౌంట్ అంటూ సామాజిక మాధ్యమాల్లో ప్రచారంలో వున్న లింకులపై క్లిక్ చేయవద్దని ట్రాఫిక్ ఇన్స్‌పెక్టర్ లక్ష్మీనారాయణ ప్రజలను హెచ్చరించారు. జిల్లా వ్యాప్తంగా శనివారం నిర్వహించిన లోక్ అదాలత్ సందర్భంగా మీ వాహనాలపై వున్న చలానాలకు 50 శాతం డిస్కౌంట్ ఇస్తున్నారని, ఎపిఎస్‌ఎల్‌ఎస్‌ఎ.ఎపి.ఎన్‌ఐసి.ఇన్ వెబ్‌సైట్ లాగిన్ అయి చలానా మొత్తం చెల్లించాలని వాట్సాప్, ఫేస్‌బుక్, ఇన్‌స్ట్రాగ్రామ్‌లలో విస్తృతంగా షేర్ అవుతోందన్నారు. ఇది పూర్తిగా అవాస్తవమని, ప్రజలు ఎవ్వరు ఈ లింకులపై క్లిక్ చేయవద్దని ఆయన స్పష్టం చేశారు. లోక్ అదాలత్ ట్రాఫిక్ కేసుల ఈ-చలానాలకు సంబంధించి డిస్కౌంట్లు, రాయితీలు ఇవ్వడం లేదని ఆయన స్పష్టం చేశారు. ఎపిఎస్‌ఎల్‌ఎస్‌ఎ.ఎపి.ఎన్‌ఐసి.ఇన్ అనే లింక్ తప్పుడు లింకు అని దానిలో లాగిన్ అయితే మీ వ్యక్తిగత డేటా, బ్యాంకు వివరాలు, డబ్బు సైబర్ మోసగాళ్ళకు వెళ్ళే అవకాశం వుందన్నారు. ట్రాఫిక్ చలానాలు చెల్లించడానికి అధికారిక వెబ్‌సైట్లను మాత్రమే వినియోగించాలన్నారు. ఎవరికైనా సందేహాలు వుంటే సమీప పోలీస్ స్టేషన్, ట్రాఫిక్ పోలీస్ హెల్ప్‌లైన్‌ను సంప్రదించాలన్నారు. ఎవరికైనా సైబర్ నేరగాళ్ళ నుండి మోసాలు ఎదురైతే సత్వరం 1930కు కాల్ చేయాలన్నారు.

## సవాళ్ళు ఎదుర్కొంటూ ప్రభుత్వ విద్యారంగంను రక్షించుకుందాం

**- రాష్ట్ర ఎస్టీయు అసోసియేట్ అధ్యక్షులు గంటామోహన్ పిలుపు**

**చిత్తూరుటౌన్, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త:**



విద్యారంగంలో ఎప్పటికప్పుడు ఎదురవుతున్న సవాళ్ళను సమిష్టిగా ఎదుర్కొంటూనే ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణకు ముందడుగు వేయాలని రాష్ట్ర ఎస్టీయు అసోసియేట్ అధ్యక్షులు గంటామోహన్ పిలుపునిచ్చారు. చిత్తూరు ఎస్టీయు కార్యాలయంలో శనివారం రాష్ట్ర, జిల్లా స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలు పొందిన ఉపాధ్యాయులకు అభినందన సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన గంటామోహన్ మాట్లాడుతూ విద్యారంగంను ప్రభుత్వాలు ఆర్థిక కోణంలో కాకుండా సామాజిక సేవా ధృక్పధంతో చూడాలన్నారు. విద్య, వైద్య రంగాలు పూర్తిగా ప్రభుత్వ ఆధ్వర్యంలో నడిచినపుడే పాలకుల పరిపాలన దక్షతకు సార్థకత ఏర్పడుతుందన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర, జిల్లా స్థాయిలో పురస్కారాలు పొందిన ఉపాధ్యాయులు నౌషాద్ ఆలీ, గోపినాథ్‌రెడ్డి, కమలాపతి, సుబ్రమణ్యం, మీనాక్షి, రాధాకుమారి, ప్రసన్నకుమారి, రామకృష్ణ, ఆనందయ్య తదితరులను ఎస్టీయు నాయకులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్టీయు అధ్యక్షులు మదన్‌మోహన్‌రెడ్డి, రాష్ట్ర నాయకులు పురుషోత్తం, జిల్లా నాయకులు చంద్రన్, జార్జ్, రమేష్, ఢిల్లీ తదితరులు పాల్గొన్నారు.

## కాణిపాకంలో నేడు (ఆదివారం)

**పగలు : అభిషేకం రాత్రి : కామధేను వాహనసేవ**

**ఉభయదారులు : కాణిపాకం నాయిబ్రాహ్మణ వంశస్థులు.**

స్థానిక ఆస్థాన మండపంలో సాంస్కృతిక కార్యక్రమాలు: ఉదయం 10 గంటల నుండి అర్ధరాత్రి 12 గంటల వరకు ధార్మికోపాన్యాసము, భక్తిగీతాలు, హరికథలు, కూచిపూడి, భరతనాట్యం,పౌరాణిక నాటక ప్రదర్శనలు గ్రామోత్సవం ప్రారంభమైనప్పటి నుండి పలు బృందాలచే కోలాటాలు, చెక్కభజనలు, విచిత్రవేషధారణలు వంటి సాంస్కృతిక కార్యక్రమాలు.

## గణనాధుని సన్నిధిలో అవధాని మేడసాని మోహన్

**కాణిపాకం, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త:**



ప్రముఖ అష్టావధాని మేడసాని మోహన్ శనివారం కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ దర్శనార్థం వచ్చిన వారికి ఆలయ ఈఓ పెంచి కిషోర్, అర్చకులు ఆలయ మర్యాదలతో రాజగోపురం వద్ద ఘనంగా స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు.అనంతరం ఆయన స్వామివారి సేవలో పాల్గొన్నారు. ఆయనకు వేదమండపంలో స్వామివారి శేషవస్త్రంతో సత్కరించి ప్రసాదాలను, చిత్రపటాన్ని అందజేశారు. వారి వెంట ఆలయ ఏఈఓ రవీంద్రబాబు, సూపరెండెంట్ వాసు, టెంపుల్ ఇన్స్‌పెక్టర్ బాలాజినాయుడు తదితరులు పాల్గొన్నారు.

# చిత్తూరు డివిజన్

**చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు, పలమనేరు, కుప్పం**

## జాతీయ లోక్ అదాలత్‌లో 245 కేసులు పరిష్కారం

**పలమనేరు, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త:**

పలమనేరు కోర్టు ఆవరణలో శుక్రవారం జరిగిన జాతీయ లోక్ అదాలత్‌లో 245 కేసులు పరిష్కారమయ్యాయి. ఇందులో సివిల్ 3, క్రిమినల్ 186, బ్యాంకు వివాద కేసులు 56, మొత్తం రికవరీ అమౌంట్ రూ.35,66,571లుగా గుర్తించారు. ఈ సందర్భంగా సీనియర్ సివిల్ జడ్జి వావిలి ఆదినారాయణ మాట్లాడుతూ కక్షిదారులు సామరస్యంగా కేసుల పరిష్కారానికి అంగీకరిస్తే ధనము, మరియు సమయం ఆదా అవుతుందని తెలిపారు. అలాగే కక్షిదారులు రాజీ మార్గంలో కేసులు పరిష్కరించుకుంటే లోక్ అదాలత్ నందు సివిల్ దావాల్లో కోర్టుకు కట్టిన ఫీజు తిరిగి పొందవచ్చని సూచించారు. పలమనేరు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎల్ భాస్కర్, సీనియర్ న్యాయవాదులు రాజారెడ్డి, లక్ష్మీపతి, పరమశివప్ప, నారాయణరెడ్డి, ఆంజనేయులు, జూనియర్ న్యాయవాదులు, బ్యాంకు అధికారులు, పోలీసు అధికారులు, బిఎస్‌ఎన్‌ఎల్ అధికారులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**పలమనేరు టౌన్, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త:**

పలమనేరు విద్యుత్ సబ్ డివిజన్ పరిధిలోని పలమనేరు అర్బన్ మరియు రూరల్, గంగవరం, బైరెడ్డిపల్లె, వి.కోట మండలాల్లో ఈ నెల 14న ఆదివారం మధ్యాహ్నం 3:30 గంటల నుండి రాత్రి 7:30 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జీవన్‌కుమార్ ఓ ప్రకటనలో తెలిపారు. పలమనేరులో గల 220 కెవి సబ్‌స్టేషన్ 132 కెవిఎతో పాటు వి.కోట సబ్ స్టేషన్ పరిధిలో కొత్తగా 220 కెవిఎ టవర్లు హైవే నందు నిర్మాణం ఉంటుందని తెలిపారు. దీంతో విద్యుత్ సరఫరా ఉండదని విద్యుత్ వినియోగదారులు, ప్రజలు సహకరించాలని కోరారు.

## పార్టీకి విధేయుడు.. విశ్వాసపాత్రుడు.. సుబ్బరాజు నైజం

**కల్లూరు, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త**



పార్టీ కోసం కష్టపడితే పదవులు అవే వస్తాయని మరొకసారి తెలుగుదేశం పార్టీ అధిష్టానం నిరూపించింది. పులిచెర్ల మండలం రేణు మాకులపల్లి పంచాయతీ వడ్డీపల్లికి చెందిన సుబ్బరాజును రొంపిచర్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్‌గా నియమించారు. సుబ్బరాజు తెలుగుదేశం పార్టీలో ఆది నుంచి కొనసాగుతూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నారు. గతంలో ఎన్ని ఇబ్బందులు ఎదురైనా తెలుగుదేశం పార్టీలో కొనసాగుతూ పుంగనూరు టిడిపి ఇన్చార్జ్ చల్లా రామచంద్రారెడ్డి. వెంట నడుస్తున్నారు. సుబ్బరాజు మాట్లాడుతూ వ్యవసాయం మార్కెట్ కమిటీ ద్వారా రైతులకు గిట్టుబాటు ధర లభించే విధంగా కృషి చేస్తానని. తనకు పదవి రావడానికి కారకులైన చల్లా రామచంద్రారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

## నిస్వార్థ సేవలకు చిరునామా నల్లారి వంశం అసూరి బాలాజీ

**పుంగనూరు సెప్టెంబర్ 13 ప్రభాతవార్త**



ఆంధ్రప్రదేశ్ రాజకీయాలలో నల్లారి వంశస్థులది ప్రత్యేక పాత్ర అని, నిస్వార్థ సేవలకు నల్లారి వంశం చిరునామా అని తెలుగుదేశం రాజంపేట పార్లమెంటరీ ఇంచార్జ్ అసూయ బాలాజీ అన్నారు. తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యదర్శి, పీలేరు ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి జన్మదినాన్ని పుంగనూరులో బాలాజీ ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. పట్టణంలోని ఎన్టీఆర్ సర్కిల్ వద్ద పెద్ద ఎత్తున బాణసంచా పేల్చి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అసూరి బాలాజీ 20 కిలోల కేకులు కట్ చేసి నల్లారి కిషోర్ కుమార్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జల్లి మనోహర్ మాట్లాడుతూ గౌరవప్రదమైన రాజకీయాలకు, నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి ముఖ్యమంత్రి స్థాయి వరకు ఎదిగారని ఆయన సోదరుడు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి ఎమ్మెల్యేగా ప్రజలకు సేవలు అందిస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో నరేష్ రాయల్, వెంకటస్వామి, సిరివేలు రెడ్డి ప్రసాద్, సోమల సద్దాం, నూరుల్లా, ధనుంజయ్, లోహిత్, బీజేపీ ఆయూబ్, సిరివేలు విజయకుమార్, నానబాల కుమార్, నరసింహులు, ఉస్మాన్, మణి,నూర్ షా, బాబా, షేబ్బీర్, ముజీబ్ తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు నల్లారి అభిమానులు, బిజెపి నాయకులు అందరూ పాల్గొన్నారు.

## అనాధకు ఏఎస్ఐ అశ్వర్థ అంత్యక్రియలు

**పుంగనూరు సెప్టెంబర్ 13 ప్రభాతవార్త**



పట్టణంలో భిక్షాటన చేస్తూ, కొన్ని రోజులుగా ఆహారం లేక వైద్యశాలలో మృతి చెందిన అనాధ శవానికి ఏఎస్ఐ అశ్వర్థ అంత్యక్రియలు నిర్వహించి మానవత్వం చాటుకున్నారు. వివరాలు ఇలా ఉన్నాయి. పట్టణంలోని బిఎంఎస్ క్లబ్ దగ్గర మూడు రోజుల క్రితం ఒక అనాధ వ్యక్తి అన్నము లేకుండా పడి ఉన్న సంగతి స్థానికుల ద్వారా తెలుసుకున్న ఏఎస్ఐ అశ్వర్థ ఆ వ్యక్తిని ఆదుకుని, పరిచర్యలు చేసి స్థానిక ప్రభుత్వ వైద్యశాలలో చేర్చారు. కర్ణాటక రాష్ట్రం ముల్బాగలు తాలూకా తాయలురు చెందిన ఈ వ్యక్తికి ఎవరూ లేక భిక్షాటన చేస్తున్నాడని తెలిసింది. తరువాత నిన్నటి దినము హాస్పిటల్లో రెండు గంటలకు మధ్యాహ్నం అనాది వ్యక్తి మృతి చెందాడు. ఎవరు సంబంధిత వ్యక్తులు ఎవరు రాకపోవడంతో శనివారం మధ్యాహ్నం ఏఎస్ఐ అశ్వర్థ నారాయణ సొంత ఖర్చులతో అతని దహన సంస్కారాలు నిర్వహించారు. అశ్వర్థ నారాయణ సేవా భావాన్ని పలువురు కొనియాడారు.

## దొంగలించబడ్డ సొమ్ము లభ్యం

**చౌడేపల్లి, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త**



దొంగలించ బడ్డ సొమ్ము లభ్యం కావడంతో స్వామి వారి మహిమగా పూజలు చేసిన సంఘటన చౌడేపల్లిలో చోటు చేసుకొంది. మండలంలోని ఆమిని గుంట పంచాయతీ రామయ్యగట్లుకు చెందిన రాజశేఖర్ ఇంట్లో గత నెల 27న రూ. 50వేలు దొంగలించ బడింది. చుట్టు పక్కల విచారించిన ప్రయోజనం లేకపోవడంతో బాధితుడు రాజనాబండను ఆశ్రయించాడు. యదాప్రకారం అనుమానితులను సత్య ప్రమాణానికి రావాలని రాజశేఖర్ అందరికీ తెలిపాడు. స్వామివారి మహత్యం తెలుసుకొన్న నిందితుడు నగదును రాజశేఖర్ ఇంటి వద్ద పడేశాడు. అంతే కాకుండా మరో రైతుకు చెందిన పంపుసెట్టు, మోటారును బాధితునికి అందించారు. దీంతో రాజనాలబండ మహిమగా గుర్తించిన బాధితుడు కుటుంబంతో వెళ్ళి ప్రసన్న ఆంజనేయస్వామికి విశేష పూజలు చేసాడు. టిటిడి ఇన్‌స్పెక్టర్ భానుప్రకాష్, ప్రధానార్చకుడు కృష్ణమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

## ద్రవిడ వర్సిటీ మైదానంలో స్కూల్ గేమ్స్

**కుప్పం, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త**

జిల్లా విద్యాశాఖాధికారి ఆదేశాల మేరకు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అధ్వర్యంలో ఈనెల 16,17 తేదీల్లో విద్యార్థులకు ద్రవిడ వర్సిటీ మైదానంలో స్కూల్ గేమ్స్ నిర్వహిస్తున్నట్లు ఎంఇఒ -1 కుమారి, ఎంఇఒ 2 రాజారాం, నోడల్ హెచ్‌ఎం వెంకటేష్‌బాబు తెలిపారు. అథ్లెటిక్స్, ఖోఖో, చెస్, యోగా పోటీలు ఈనెల 16న జరుగుతాయన్నారు. అలాగే 17న కబడ్డీ, వాలీబాల్, బాడ్మింటన్ పోటీలు జరుగుతాయన్నారు. అండర్ -14, 17 విభాగాల్లో ఈ పోటీలు జరుగుతాయన్నారు.

## బిసిఎన్ ట్రస్ట్‌చే క్రీడాదుస్తులు ఉచితంగా పంపిణీ

**కుప్పం, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త**



బిసిఎన్ చారిటబుల్ ట్రస్ట్, లయన్స్‌క్లబ్,కుప్పం వారిచే క్రీడాకారులకు ఉచితంగా ఇరవై వేల విలువ చేసే క్రీడా దుస్తులను కుప్పం ఇంజనీరింగ్ కాలేజ్ వైస్ ఛైర్మన్ సునీల్ రాజ్ అందించారు. జిల్లా షూటింగ్ బాల్ బాలురు, బాలికల జట్లు (జూనియర్స్) విభాగంకు ఎంపికైన వారికి వీటిని అందజేశారు. గ్రామీణ క్రీడాకారులను తమవంతుగా ప్రోత్సహిస్తామని ఈసందర్భంగా సునీల్ రాజ్ పేర్కొన్నారు. జిల్లా షూటింగ్ బాల్ ఛైర్మన్ వమేష్ మాట్లాడుతూ విద్యార్థులు క్రీడల్లో రాణించాలని అలాగే దాత సునీల్‌రాజ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కెఇసి ప్రిన్సిపాల్ సుధాకర్‌బాబు, హెచ్‌ఒడి కోదండరామయ్య, ఎన్‌ఎస్‌ఎస్ కోఆర్డినేటర్ మాధవన్, పిఆర్వో ప్రవీణ్‌కుమార్, గంగాధర్, పిఇటిలు వేణు, జబీర్, స్వాతి, సంధ్య పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**కుప్పం, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త**

కుప్పం రెస్కో పరిధిలో ఆదివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని రెస్కో ఎండి సోమశేఖర్ తెలిపారు. 220కెవి లైన్ షిఫ్టింగ్ చేస్తున్న నేపథ్యంలో ఆదివారం మధ్యాహ్నం 3గంటలనుంచి సాయంత్రం 6.30గంటల దాకా కుప్పం, గుడుపల్లె, శాంతిపురం, రామకుప్పం, వి.కోట మండలాల్లోని అన్ని 33/11 కెవి సబ్‌స్టేషన్ల పరిధిలో విద్యుత్ ఉండదన్నారు. ప్రజలు, రైతులు సహకరించాలని కోరారు.

## పోరాటాలతోనే సమస్యల పరిష్కారం

***- సిఐటియు గౌరవాధ్యక్షుడు గంగరాజు***

**శాంతిపురం, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త**



పోరాటాలతోనే సమస్యలు పరిష్కారం అవుతాయని సిఐటియు గౌరవాధ్యక్షుడు వాడ గంగరాజు పేర్కొన్నారు. శనివారం జరిగిన మినీ అంగన్‌వాడీ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. పదేళ్ల పాటు చేసిన పోరాటంతోనే నేడు మినీ అంగన్‌వాడీ కేంద్రాలను ప్రభుత్వం మెయిన్ కేంద్రాలుగా మార్చుతూ జిఒ ఇచ్చిందన్నారు. ఈజిఒను తక్షణం అమలు చేయాలని డిమాండ్ చేశారు. సుప్రీ ంకోర్టు తీర్పు మేరకు కనీస వేతనాలు అమలు చేయాలని అంగన్‌వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలన్నారు. త్వరలో జరిగే ఆలిండియా మహాసభలను జయప్రదం చేయాలని కోరారు. సమావేశంలో ఎర్రమ్మ, శోభ, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# తిరుపతి డివిజన్

## అవార్డు గ్రహీత కయ్యూరికి సత్కారం

తొట్టంబేడు,సెప్టెంబర్ 13 ప్రభాతవార్త



ఉత్తమ ఉపాధ్యాయుడుగా రాష్ట్ర అవార్డును అందు కున్న కయ్యూరి బాలసుబ్రమణ్యంను శ్రీకాళహస్తి కాంగ్రెస్ పార్టీ తరఫున ఇన్‌చార్జ్ తలపాదామోదర్‌రెడ్డి సారధ్యంలో సత్కరించారు. శ్రీకాళహస్తిలో నివాస ముంటున్న కయ్యూరి బాలసుబ్రమణ్యం తొట్టంబేడు మండలం దిగువ సాంబయ్యపాళెం ఫౌండేషన్ పాఠశాలలో సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయుడుగా పని చేస్తున్నారు. ఆయన పిల్లలను ఆట పాటలతో అలరిస్తూ విద్యనుబోధించటం చిన్నారుల అభిరుచిని గుర్తించటంలో ఎంతో నైపుణ్యంతో వ్యవహారిస్తున్నారని దామోదర్‌రెడ్డి అన్నారు. అంతేకాక బాలసుబ్రమణ్యం పని చేసిన ప్రతిచోటా విద్యార్థుల తల్లిదండ్రులతో మమేకమై చిన్నారులకు విద్యనుబోధించటంలో ఎంతో నైపుణ్యం కల్గి ఉన్నారని అభినందించారు. ఉపాధ్యాయుడుగా చిన్నారులను తీర్చి దిద్దటంలో ఎంతో చొరవ చూపారన్నారు. కవిగా సమాజంలోని పరిస్థితులను అవగాహన చేసుకొని కవిత్వాలను, రచయితగా తెలుగుభాషకు ప్రాధాన్యత ఇవ్వటం మిమిక్రి కళాకారుడుగా బాలసుబ్రమణ్యం నైపుణ్యం వర్ణించనలవి కాదన్నారు.ఆయనలోని నైపుణ్యాలను గుర్తించిన బాలసుబ్రమణ్యంకు రాష్ట్ర స్థాయి అవార్డుకు ప్రతిపాధించటం అవార్డు సాధించటంగర్వకారణం అన్నారు. దామోదర్‌రెడ్డితో పాటుసురేంద్రరెడ్డి, పట్టణ యువజన అధ్యక్షుడు ఆంటోని, బాలాజి, అరుణ్,మహేష్, చిరంజీవి,అల్లావుద్దీన్,జోసెఫ్ తదితరులు పాల్గొన్నారు.

## తొండమాన్ పురంలో కళ్యాణోత్సవం:

శ్రీకాళహస్తిరూరల్,సెప్టెంబర్ 13 ప్రభాతవార్త



శ్రీకాళహస్తి మండలంలోని తొండమాన్ పురంలో వెలసిన శ్రీదేవి,భూదేవి సమేత ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం కన్నుల పండువగా కళ్యాణోత్సవం నిర్వహించారు. టిటిడి ఆదేశాల మేర కు ఇక మీదట ప్రతి నెల రెండవ శనివారం కళ్యాణోత్సవం నిర్వహించుటకు ఆదేశించారు. ఈ నేపథ్యం లో శనివారం కళ్యాణోత్సవానికి అంగరంగ వైభవంగా ఏర్పాట్లు చేసారు.ఆలయ ఆవరణలో ప్రత్యేక పందిళ్ళు ఏర్పాటు చేసారు.చుట్టుపక్కల గ్రామాలకు చెందిన భక్తులే కాకుండా శ్రీకాళహస్తి నుంచి భారీ సంఖ్యలో భక్తులు హాజరయ్యారు. అధికారుల అంచనాలకు మించి భక్తులు హాజరయ్యారు. ఈఓ నాగరత్న పర్యవేక్షణలో కళ్యాణోత్సవం నిర్వహించారు. సంప్రదాయ బద్దంగా కళ్యాణ వేదికను ఏర్పాటు చేసారు. అలయ ప్రధానార్చకులు రమణస్వామి వేదమంత్రాలను చదువుతుండగా ఆలయ ఇన్స్పెక్టర్ సుధీర్ ఏర్పాట్లును పర్యవేక్షించారు. మన సంప్రదాయాలను భావి తరాలకు తెలిసే రీతిలో కళ్యాణోత్సవం మాంగల్యధారణ జరిపారు. మధ్యాహ్నం ఎస్‌విఏ ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకురాలు రాధ సారధ్యంలో అన్నదానం జరిపారు.

## లోక్‌ఆదాలత్‌లో 245 కేసులు పరిష్కారం

శ్రీకాళహస్తి,సెప్టెంబర్ 13 ప్రభాతవార్త



శ్రీకాళహస్తిలో శనివారం నిర్వహించిన లోక్ ఆదాలత్‌లో 245 కేసులు పరిష్కరించబడ్డాయని రూ.88, 47,261లు సమస్యలు పరిష్కారమైంది. శ్రీకాళహస్తిలోని న్యాయస్థానాల సముదాయంలో లోక్ ఆదాలత్‌ను నిర్వహించారు.ఈ సందర్భంగా కక్షిదారులనుద్దేశించి 12వ అదనపు జిల్లా జడ్జి శ్రీనివాసరావు మాట్లాడుతూ లోక్ ఆదాలత్ తీర్పు సుప్రీం కోర్టు తీర్పుతో సమానం అని వివరించారు. సత్వర న్యాయం కోసం లోక్ ఆదాలత్‌ను ఉపయోగించుకోవాలన్నారు. హైకోర్టు ఆదేశాలమేరకు శనివారం నిర్వహించిన జాతీయ లోక్ ఆదాలత్ నిర్వహించారు.ఈ లోక్ ఆదాలత్‌లో శ్రీనివాస్‌నాయక్‌తో పాటు సీనియర్ సివిల్‌జడ్జి బేబీరాణి,జూనియర్ అసిస్టెంట్ శ్రీకాంత్ న్యాయవాదులు,అన్నిశాఖల అధికారులు, బ్యాంక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.లోక్ ఆదాలత్‌లో ఇచ్చే తీర్పు సుప్రీం కోర్ట్ తీర్పుతో సమానం అన్నారు. దీనికి తిరిగి అప్పిల్ లేదని తెలిపారు. ఈ అవకాశాన్ని కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని వివరించారు. కోర్టులో ఎపెండింగ్‌లో ఉన్న అన్ని రకాల రాజీపడని క్రిమినల్ కేసులు,చెక్ బౌన్స్ కేసులు,సివిల్ కేసులు,కోర్టు వరకు వెళ్ళని రాఈజ పడదగని తగాదాలు లోక్ ఆదాలత్‌తో పరిష్కరించుకోవచ్చు. లోక్ ఆదాలత్ అవార్డు అప్పిలు లేని అంతిమ తీర్పు అని తెలిపారు.

## సర్వేంద్రియానం నయనం ప్రధానం....

రేణిగుంట సెప్టెంబర్ 13 ప్రభాతవార్త



మానవ శరీరంలోని అన్ని అవయవాల కంటే కన్ను ప్రధానమైనదని అమర్ రాజా లాజిస్టిక్స్ జనరల్ మేనేజర్ చంద్రబాబు అన్నారు. రేణిగుంట మండలం అమర్ రాజా కర్మాగారం నందు శనివారం రాజన్న ఫౌండేషన్ ద్వారా తిరుపతి శ్రీ వెంకటేశ్వర అరవింద సూపర్ స్పెషాలిటీ కంటి ఆసుపత్రి వైద్య నిపుణులు లారీ డ్రైవర్లకు ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. కంటి వైద్య నిపుణులు లారీ డ్రైవర్లకు కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా కంటి చుక్కల మందులు అందజేశారు. మరి కొంతమందికి శస్త్ర చికిత్స అవసరం ఉన్నట్లు గుర్తించారు. శస్త్ర చికిత్స చేయించుకో దలచిన వారికి అరవింద కంటి ఆసుపత్రి నందు ఉచితంగా చర్మ చికిత్స జరిపి కంటి అద్దాలు అందజేస్తామని వైద్య నిపుణులు తెలిపారు. ముఖ్యంగా డ్రైవర్లకు కంటి చూపు మెరుగ్గా ఉండాలన్నారు. కంటి చూపు పెరగడానికి కాట్రాక్ సర్జరీ చేయించుకోవాలని డ్రైవర్లకు వైద్యులు పిలుపునిచ్చారు. వైద్య శిబిరం నందు అమర రాజా గ్రూప్స్ సప్లై చైన్ మేనేజ్మెంట్ ప్రెసిడెంట్ వెంకట మాధవ్, రాజన్న ఫౌండేషన్ హెడ్ రాళ్లపల్లి సతీష్, అమర్ రాజా పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్ బాబ్జి రాళ్లపల్లి , శ్రీ అరవింద కంటి వైద్యశాల వైద్యులు సిబ్బంది పాల్గొన్నారు.

## వంచనకు సిద్దమైన జగన్ బృందం :బిసిల ధ్వజం

శ్రీకాళహస్తి,సెప్టెంబర్ 13 ప్రభాతవార్త



పూటకో మాట, రోజుకో నాటకం,బ్రతుకంతా నాటకాలు, అబద్దాలు,మోసాలతో జగన్‌రెడ్డి బృందం వ్యవహా రిస్తూ ఉనికి కాపాడుకోవటానికి ప్రయత్నిస్తున్నారని శనివారం రాత్రి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ ఎం.ఉమేష్‌రావు వారి బృందం శివమెత్తారు. ఎన్నికల ముందు ఒక మాట, ఎన్నికలు తరువాత మరో మాటతో జగన్‌రెడ్డి కాలం గడుపుతున్నారని విమర్శించారు. అమరావతి పరిరక్షణ ఉద్యమాన్ని జగన్ ఎంత రాక్షసంగా అణచివేయాలని చూసారో అందరికి తెలుసునన్నారు.ఇప్పుడు ఈఏటర్న్ తీసుకోవటం వెనుక ఇంకేదో కుట్ర ఉందని ప్రజలు అనుమానం వ్యక్తం చేస్తున్నారని ధ్వజమెత్తారు.రాజధానిపై ఇంకా ఎన్ని జేటర్న్‌లు తీసుకుంటారో తెలియట్లేదని విమర్శించారు. సజ్జల రామకృష్ణారెడ్డి జగన్మోహన్‌రెడ్డిని బకరా చేస్తున్నారన్నారు. ఎన్‌టిఏ కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన సంవత్సర కాలంలో రాష్ట్ర రాజధాని అమరావతిలో ప్రభుత్వం ప్రభుత్వేతర సంస్థల కార్యాలయాల నిర్మాణానికి పరుగులు తీయిస్తుందన్నారు. అమరావతి నిర్మాణానికి నిధులు అందకుండా చేయటానికి జగన్ రెడ్డి ఎన్నెన్నో ఎత్తుగడలు వేస్తున్నారని ఆరోపించారు.ఈ విలేకరుల సమావేశంలో మిన్నల్ రవి, బీమాల భాస్కర్ మునిరాజాయాదవ్, వజ్రం కిషోర్ డివి నారాయణ, కోట చంద్రశేఖర్, మణి,సులేమాన్‌లు పాల్గొన్నారు.

## శివయ్య సేవలో పంబూరు పీఠాధిపతి

శ్రీకాళహస్తి,సెప్టెంబర్ 13 ప్రభాతవార్త



శ్రీకాళహస్తీశ్వరుని శనివారం యోగిని శ్రీ చంద్రకా శీప్రసాదమాతాజీ స్వామి అమ్మవార్లను దర్శించు కున్నారు. గుంటూరుజిల్లా నంబూరులోని కాశీవన ఆశ్రమ పీఠాధిపతి శిష్యబృందంతో స్వయంభువు శ్రీకాళహస్తీశ్వరుని సేవలో పాల్గొన్నారు. వారికి దక్షిణ గోపురం వద్ద ఆలయ మర్యాదలతో ప్రోటోకాల్ ఏఈఓ మోహన్,ఆలయ ఇన్స్పెక్టర్ వెంకటస్వామిలు వేదపండితులతో స్వాగతం పలికారు. ఆలయంలో స్వామి అమ్మవార్ల ఆంతరాలయ దర్శనం చేసుకున్న వారికి వేదపండితులచే అమ్మవారి ప్రసాదాన్ని అందించారు.ఈ సందర్భంగా యోగిని మాతాజీ మాట్లాడుతూ ఇదో చారిత్రక ప్రసిద్ధి చెందిన దివ్యక్షేత్రం అన్నారు. అంతేకాక ఇక్కడ నిర్వహించే మహిమాన్విత రాహుకేతుదోష నివారణ పూజల ప్రాభవం రోజు రోజుకు పెరుగుతుందన్నారు. ఈ దివ్యక్షేత్రంలో వెలసిన శుకబ్రహ్మాశ్రమం ధార్మిక కార్యక్రమాలకు నిలయంగా ఉండటం ఈ దివ్యక్షేత్ర ప్రాభవాన్ని తెలుపుతుందన్నారు.వారితో పాటు శ్రీ శుకబ్రహ్మాశ్రమ మేనేజర్ వర ప్రసాద్ ఉన్నారు.

## టోకెన్లు ఇచ్చారు పంపిణీ మరచారు

-నిలదీసిన రైతులు

చౌడేపల్లి, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త



యూరియా కావాలని వస్తే టోకెన్లు ఇచ్చి పంపిణీని మరుసటి రోజు చేపడుతామని తెలిపి తర్వాత పంపిణీ చేపట్టలేదని రైతులు ఆందోళనకు దిగిన సంఘటన చౌడేపల్లిలోని ప్రైవేటు కేంద్రం వద్ద చోటు చేసుకొంది. రైతుల కథనం మేరకు... స్థానికంగా గల ప్రైవేటు కంపెనీ వారు యూరియా అందిస్తామని రైతులకు తెలపడంతో అందరూ పగలంతా వేచి వుండి టోకెన్లు తీసుకొన్నట్లు రైతులు తెలిపారు. దాదాపు 180మంది రైతులకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం పాసుపుస్తకానికి ఒక బస్తా అందిస్తామని తెలిపారన్నారు. రాత్రి 7గంటలకు పడిగాపులు కాసామనీ, అయితే మరసటి రోజు అందిస్తామని కంపెనీ వారు తెలిపారన్నారు. ఉదయాన్నే కేంద్ర వద్దకు వెళ్ళగా నిరాశ మిగిలిందన్నారు. ప్రైవేటు కేంద్రం ముందు నోస్టాక్ బోర్డు పెట్టారనీ, రాత్రి గోదాములో వున్న యూరియా ఎక్కడికి వెళ్ళిందని కంపెనీ అధికారులతో రైతులు వాగ్వాదానికి దిగారు. మండల వ్యవసాయాధికారి మోహన్‌కుమార్ స్పందించి కంపెనీ సిబ్బందితో సంప్రదించారు. వేరొక చోట నుంచి తెప్పించి టోకెన్లు వున్న రైతులందరికీ యూరియాను పంపిణీ చేయాలని తెలపడంతో పరిస్థితి సద్దుమణిగింది.

## రిమ్స్ విద్యార్థుల విజయకేతనం

తిరుపతి విద్య, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త:



ఎస్వీయూ విడుదల చేసిన ఎంబీఏ మొదటి సెమిస్టర్ ఫలితాలలో బైరాగి పట్టెడ లోని రిమ్స్ కళాశాల విద్యార్థులు విజయకేతనం ఎగురవేశారు.కళాశాల విద్యార్థిని పి.సరస్వతి 8.95 మార్కులతో టాపర్ గా నిలిచిందని ఆ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జె ప్రకాశ్ రెడ్డి తెలిపారు.ఈ మేరకు శనివారం కళాశాలలో అభినందన సభ ఏర్పాటు చేసి ఉత్తమ ప్రతిభ కనబరచిన విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ కళాశాల విద్యార్థులు పావని 8.65,లహరి 8.56, పల్లవి 8.54, యామిని 8.50 జీపీఏ సాధించడం కళాశాలకు గర్వకారణమన్నారు. అలాగే ఎస్వీయూ విడుదల చేసిన ఎంబీఏ మొదటి సెమిస్టర్ ఫలితాలలో పావని 7.84 జీపిఏ మార్కులతో టాపర్ గా నిలిచిందని, ఆర్ హేమలత, జయపాల్,పల్లవి అత్యుత్తమ ఫలితాలను సాధించారని తెలియజేశారు.అనంతరం టాపర్గా నిలిచిన విద్యార్థులకు యాజమాన్యం,ప్రిన్సిపాల్ నగదు బహుమతి అందజేసి చైర్మెన్ కొండారెడ్డి,సెక్రటరీ వై ఆనంద్ రెడ్డి,డైరెక్టర్ విజయ్ రెడ్డి, హెచ్ఓడిలు,అధ్యాపకులు అభినందించారు.

## మహిళలు జీవనోపాధి అవకాశాలను అందిపుచ్చుకోవాలి

తిరుపతి విద్య సెప్టెంబర్ 13 ప్రభాత వార్త:

కేంద్ర మత్స్య, పశుసంవర్ధక,పాడిపరిశ్రమ శాఖ అధికారులు తిరుపతి సమీపంలోని శ్రీజ మహిళా పాల ఉత్పత్తి సంస్థను శనివారం సందర్శించారు.తిరుపతి లో ఉన్న శ్రీజ పాల ఉత్పత్తి సంస్థ వద్ద స్థానిక పాల ఉత్పత్తిదారులతో విస్తృత స్థాయి చర్చలు జరిపిన ఆయన శ్రీజ సంస్థ కార్యాచరణ విధానాలను పరిశీలించారు.అద్భుతమైన ఆర్థిక మైలురాళ్లను సాధించిన మహిళా వ్యవస్థాపకులు లఖ్‌పతి దీదీస్‌ఖిను ఆయన ఈ సందర్భంగా సత్కరించారు.గ్రామీణ ఆర్థిక పరివర్తనకు వారి అసాధారణ తోడ్పాటును ప్రశంసించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్థిక వైవిధ్యీకరణ ఆవశ్యకతను,సాంప్రదాయ పాడిపరిశ్రమకు మించి కోళ్ల పెంపకం, ఆక్వాకల్చర్ పందుల పెంపకం వరకు మహిళల వ్యవస్థాపక కార్యకలాపాలను విస్తరించాలని సూచించారు.మహిళలు నేతృత్వంలోని అభివృద్ధి కార్యక్రమాలకు,పాడి పరిశ్రమ రంగంలో భారతదేశ సహకార ఉద్యమం పురోగతి పట్ల, ప్రభుత్వం చంచలమైన నిబద్ధతను ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంస్థ ప్రతినిధులు, మహిళలు పాల్గొన్నారు.

## తాతయ్య గుంట గంగమ్మ గుడి దేవస్థానం డైరెక్టర్‌గా విమల

తిరుపతి విద్య, సెప్టెంబర్ 13 ప్రభాత వార్త:



తిరుపతి తాతయ్య గుంట గంగమ్మ గుడి దేవస్థానం కమిటీ డైరెక్టర్ గా తిరుపతి 19వ వార్డు అధ్యక్షులు జానకిరామి రెడ్డి సతీమణి పచ్చగారి విమల నియమితులు అయ్యారు.శనివారం తిరుపతి నియోజకవర్గం ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు విమల కి అభినందనలు తెలియజేస్తూ శాలువాతో సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గంగమ్మ గుడి దేవస్థానం కమిటీ డైరెక్టర్ గా పదవి అలంకరించడం చాలా సంతోషంగా ఉంది అన్నారు.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి,ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. ప్రతి ఒక వీర మహిళ పార్టీ కోసం కష్టపడాలని కొనియాడారు.కష్టపడితే ఫలితం ఉంటుంది అనే దానికి నిదర్శనం నేను అంటు పేర్కొన్నారు.పౌరసరఫరాల శాఖా మంత్రి వర్యులు నాదెండ్ల మనోహర్,జిల్లా అధ్యక్షులు పసుపులేటి హరిప్రసాద్,తిరుపతి పట్టణ అధ్యక్షులు జె రాజా రెడ్డి,తెలుగు దేశం పార్టీ నాయకులు మబ్బు దేవనారాయణ రెడ్డి ,తందాటి సురేష్ కి, కృతజ్ఞతలు తెలిపారు.

## అనువాదం ఆవశ్యకతపై విద్యార్థులకు అవగాహన

తిరుపతి విద్య సెప్టెంబర్ 13 ప్రభాత వార్త:



పద్మావతి డిగ్రీ,పీజీ కళాశాల తెలుగు విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో విద్యార్థులకు అనువాదం ఆవశ్యకత అనే అంశంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ప్రముఖ రచయిత,కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత జిల్లెళ్ళ బాలాజీ వక్తగా పాల్గొని ప్రసంగించారు.ఆయన మాట్లాడుతూ తెలుగు సాహిత్యం మహాభారత అనువాదంతో ప్రారంభమైందని,ప్రతి ఒక్కరూ రెండు మూడు భాషలను నేర్చుకోవటం వలన అనువాద ప్రక్రియను చేపట్టవచ్చన్నారు.విద్యార్థులు పలు భాషలపై పట్టు సాధించాలని సూచిం చారు. తెలుగు విభాగాధిపతి డాక్టర్ కృష్ణవేణి మాట్లాడుతూ అనువాదం వివిధ రంగాల్లో ఉపయోగపడుతుందని, పత్రికా,చలనచిత్ర రంగాలతో పాటు వ్యాపార రంగాలలో అనువాదం ప్రముఖ పాత్ర వహిస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ కస్తూరి,డాక్టర్ శోభ, డాక్టర్ అన్నమ్మ,ఆంగ్ల విభాగాధిపతి వెంకటలక్ష్మి,డాక్టర్ లక్ష్మి విద్యార్థులు పాల్గొన్నారు.

## 15 నుంచి మండల స్థాయి క్రీడా పోటీలు

పుత్తూరు, సెప్టెంబరు 13 ప్రభాతవార్త :

పుత్తూరు పట్టణంలోని ఎస్.ఆర్.ఎస్. క్రీడా మైదానంలో ఈ నెల 15 నుంచి 18వ తేదీ వరకూ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో క్రీడా పోటీలు జరగనున్నట్టు ఎంఇఒలు తిరుమలరాజు, బాలసుబ్రమణ్యం శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అథ్లెటిక్స్, ఖోఖో, వాలీబాల్, కబడ్డీ, యోగ, చెస్, బ్యాడ్మింటన్ క్రీడాంశాల్లో అండర్ 14, అండర్ 17 బాలబాలికలకు పోటీలు నిర్వహిస్తామన్నారు.

## భక్తిసాగరంలో నగరసంకీర్తన

తిరుపతి, సెప్టెంబర్ 13ప్రభాతవార్త:



శనివారంవేకువజామునఆధ్యాత్మికనగరం తిరుపతి గోవింద నామస్మరణతో ప్రతి ధ్వనించింది. తిరుపతి ప్రజల్లో భక్తి భావం పెంపొందింపజేసేందుకు ప్రతి శనివారం ఉదయం రాయలసీమ రంగస్థలి కళాకారులు చేపట్టిన నగరసంకీర్తన యాత్రికుల్లో ,నగరవాసుల్లో మరింత ఆధ్యాత్మికత ఉట్టిపడేలా చేస్తోంది. రాయలసీమ రంగస్థలి చైర్మన్ గుండాల గోపీనాథరెడ్డి, కళాకారులు తొండడమనాటి సుబ్రమణ్యంరెడ్డి, మునినాథరెడ్డి, విక్రమ్‌స్వామి, నరసింహారెడ్డి, కృష్ణమూర్తిరెడ్డి, మేకల గంగయ్య, సురేంద్రరాజు, పద్మావతి, జయమ్మ, కళ . విగ్రహాల కల్యాణి, మురళీరెడ్డి, వందమంది కళాకారులు తిరునామం ధరించి తప్పెటతాళాలతో భజనలు చేసుకుంటూ ఆధ్యాత్మిక చింతనతో కదిలారు. భక్తులకు ప్రసాద వితరణ చేశారు.

## నృత్యకళోత్సవాల్లో తిరుపతి కళాకారులకు పురస్కారాలు

తిరుపతి,సెప్టెంబర్ 13ప్రభాతవార్త:



తిరుపతి మహతి కళాక్షేత్రంలో జరుగుతున్న రాయలసీమ రంగస్థలి నృత్యకళోత్సవాలు ఆహుతులను ఆకట్టుకుంటున్నాయి. చిన్నారులు అద్భుతంగా తమ నృత్యాలను ప్రదర్శిస్తున్నారు. నృత్యోత్సవాల్లో రెండవరోజు శనివారం ఉదయం ప్రదర్శించిన బుడబుక్కలు జానపదనృత్యం విశేషంగా ఆకట్టుకుంది. తిరుపతికి చెందిన నృత్యదర్శకురాలు శైలజారెడ్డి, చిత్తూరుకు చెందిన శ్రీలక్ష్మికి శ్రీకృష్ణదేవరాయ పురస్కారాలను నిర్వాహకులు రాయలసీమ రంగస్థలి చైర్మన్ గుండాల గోపీనాథరెడ్డి, ,కళాకారులు కెవిన్ రాజా, విజయ భాస్కర్‌రెడ్డి,కొండేచెంగారెడ్డి,తొండమనాటిసుబ్రమణ్యంరెడ్డి,నాగేశ్వరరావు మల్లారపువాసుప్రదానం చేశారు.

## సిఐటియూ ప్రాంతీయకమిటి ఎన్నిక

శ్రీకాళహస్తి,సెప్టెంబర్ 13 ప్రభాతవార్త



శ్రీకాళహస్తి సిఐటియూ ప్రాంతీయ కమిటి ఎన్నికను శనివారం సమావేశమై ఎన్నుకున్నారు. సిఐటియూ కార్యాలయంలో జరిగిన సమావేశంలో నూతన కమిటిని ఎన్నుకున్నారు. శ్రీకాళహస్తి రూరల్,అర్బన్, తొట్టంబేడు సంయుక్త మహాసభలు జరిగాయి.ఈ సందర్భంగా కమిటిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా కొప్పల గురునాధం, ప్రధానకార్యదర్శిగా పెనగడం గురవయ్య, కోశాధికారిగా రేవతిలను ఎన్నుకున్నారు.కమిటిలో 15 మందితో ఏర్పాటు చేసారు. నూతన కమిటి అధ్యక్షుడు గురునాధం మాట్లాడుతూ శ్రీకాళహస్తి పరిసరాల్లోని కార్మిక,కర్షక సమస్యలపై స్పందిస్తుందని అధికారుల దృష్టికి తెచ్చి పోరాటాలను నిర్వహిస్తామన్నారు.ఈ సమావేశంలో నూతనంగా ఎన్నుకున్న కమిటిని ఉద్దేశించి జిల్లా అధ్యక్షుడు జి.బాలసుబ్రమణ్యం, ఉపాధ్యక్షులు అంగేరి పుల్లయ్య,కుమార్ తదితరుల దిశ దెశ నిర్దేశం చేస్తూ నేడు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న చట్టాలు సామాన్యులను దివాలా తీయించే విధంగా ఉన్నాయని వాటిపై పోరాటాలు చేపట్టాలని సూచించారు.

## కలసికట్టుగా పట్టణానికి మంచిపేరు తెండి: ఎంఎల్ఏ

శ్రీకాళహస్తిరూరల్,సెప్టెంబర్ 13 ప్రభాతవార్త



శ్రీకాళహస్తి కో ఆపరేటివ్ టౌన్ బ్యాంకు పట్టణానికి ఓ ఆస్తి అని ఏ బ్యాంకు చిన్న,మధ్యతరహా వ్యాపారులకు రుణాలివ్వని రోజుల నుంచి టౌన్‌బ్యాంకు చిన్న వ్యాపారులను ఆర్థికంగా ప్రోత్సహించిం దని, అంతేకాక పొదుపును నేర్పిందని శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి అన్నారు. శనివారం ఊరందూరు గ్రామంలో నూతనంగా నామినేట్ చేసిన శ్రీకాళహస్తి కో ఆపరేటివ్ టౌన్ బ్యాంకు అధ్యక్షులు ఖాదర్‌బాషా సారధ్యంలో సభ్యులు ఎంఎల్ఏను సత్కరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ బ్యాంకులు నిరుపేదలను ఆదుకోవాలన్నారు. సుమారు వంద సంవత్సరాల చరిత్ర కల్గిన టౌన్‌బ్యాంకు ఒకప్పుడు చరిత్ర సృష్టించిందన్నారు.అలాంటి బ్యాంకు కొన్ని తప్పిదాల వల్ల కొంత కాలం మూత పడే దుస్థితికి చేరిందని అలాంటి చరిత్రసృష్టించిన బ్యాంకును సమర్థవంతంగా నిర్వహిస్తారనే నమ్మకంతో అనుభవం ఉన్న వైస్ చైర్మెన్‌గా పని చేసిన ఖాదర్‌బాషాకు పగ్గాలు అందించామన్నారు.రాష్ట్రంలోనే శ్రీకాళహస్తి కో ఆపరేటివ్ టౌన్ బ్యాంక్ అంటే గుర్తింపు తీసుకురావాలన్నారు. ఎంఎల్ఏను సత్కరించిన వారిలో నూతనంగా నామినేట్ చేసిన చైర్మెన్ షేక్ ఖాదర్‌బాషా, సిఇఓ ఎం.ధనంజయులు, కమిటి సభ్యులు ఏ.మురళి, ఏ.బాబురెడ్డి,పిఆర్ముగం,ఎందొరబాబు,కే.అనిల్‌కుమార్, పి.రాంబాబు, ఎన్ గోవర్ధన్, పి.కవితలు పాల్గొన్నారు.

## జాబ్‌చాట్ నిబంధనల మేరకే విధులు నిర్వర్తిస్తాం



- సాంకేతికి సహాయకులకు అలవెన్స్ ఇవ్వాలి
- జిల్లా సాంకేతిక సహాయకుల అధ్యక్షులు వెంకటా చలపతి

తిరుపతిరూరల్,సెప్టెంబర్13 ప్రభాతవార్త:

సాంకేతిక సహాయకులకు బాబ్‌చాట్ నిబంధనల ప్రకారమే విధులు నిర్వర్తిస్తామని, దినసరి వేతనం క్షేత్రస్థాయి కొలతల ప్రకారమే వేతనాల చెల్లింపులు సహాయ సహకారాలు అందించాల్సిందిగా జిల్లా సంకేతిక సహాయకుల అధ్యక్షులు వెంకటా చలపతి కోరారు. ఈ మేరకు జిల్లా సాంకేతిక సహాయకుల సమస్యలపై జిల్లా నీటి యాజమాన్య సంస్థ పథక సంచాలకులకు వినతిపత్రం అందజేసారు. ఈ సందర్భంగా వెంకటా చలపతి మాట్లాడుతూ సాంకేతిక సహాయకులు ఇన్‌చార్జ్ ఇసి/జెఇగా విధులు నిర్వర్తిస్తున్నప్పుడు అలవెన్స్ ఇవ్వాలని డిమాండ్ చేసారు. సస్పెండైన సాంకేతిక సహాయకులను వీలైనంత త్వరగా విధుల్లోకి తీసుకోవాలని కోరారు. ఓ మండలంలో సాంకేతిక సహాయకునిపై ఓ అధికారి తీవ్రమైన దుర్భాషలాడినందుకు అతనిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు. సాంకేతిక సహాయకులు విధులు నిర్వర్తించే ప్రదేశానికి 50 కిలో మీటర్ల దూర పరిధిలోనే ట్రాన్సర్లు ఉండేలా చూడాలన్నారు.

ఈ కార్యక్రమంలో సాంకేతిక సహాయకుల సంఘం గౌరవ అధ్యక్షుడు కృష్ణయ్య, ఉపాధ్యక్షులు శ్రీనివాసులు, కార్యదర్శి స్వామిదాసు, కోశాధికారి నాగభూషణం, జాయింట్ సెక్రటరీ మునిరాజ, ఆర్గనైజింగ్ కార్యదర్శి మునిబాబు, నియోజకవర్గ నాయకులు ఈశ్వర్, సాంబశివరావు, సుదర్శన్, నాగరాజు, మహేష్, సుమన్, శాంతి, మల్లీశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## మహేష్‌యాదవ్ శుభాకాంక్షలు తెలిపిన సైకం జయచంద్రారెడ్డి

తిరుపతిరూరల్,సెప్టెంబర్13 ప్రభాతవార్త:



తాతయ్యగుంట గంగమ్మగుడి చైర్మెన్ మహేష యాదవ్‌కు సివిల్ సప్లై మాజీ చైర్మెన్ సైకం జయ చంద్రారెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. మహిమాన్విత తురాలు, తిరుపతి శక్తి దేవత గంగమ్మ ఆలయ చైర్మెన్ పదవి మహేష్‌యాదవ్‌కు దక్కడంపై ఆనందం వ్యక్తం చేసారు. భవిష్యత్‌లో మరెన్నో పదవులు అలంకరించాలని ఆకాంక్షించారు.

## పాకాల ఎంపీడీవోగా వాసుదేవరావు

పాకాల, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త



పాకాల మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా వాసుదేవరావు శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. గతంలో నెల్లూరు జిల్లాలో ఏవోగా విధులు నిర్వహిస్తూ పదోన్నతి పై నెల్లూరు జిల్లా నుండి పాకాలకు వచ్చారు. శుక్రవారం ఎంపీడీవోగా బాధ్యతలు చేపట్టిన ఆయనకు మండలంలోని ప్రజా ప్రతినిధులు, ఆఫీసు సిబ్బంది అభినందనలు తెలియజేశారు.

## స్థానిక ఎన్నికలలోపు గ్రామ అనుబంధ విభాగాల కమిటీలను బలోపేతం చేయండి

పాకాల, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త



పాకాల మండలంలో పాకాల టౌన్‌లోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గ్రామ అనుబంధ విభాగాల కమిటీల పై శనివారం పార్టీ ముఖ్య నాయకుల ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నాయకులు మాట్లాడుతూ రాబోయేటువంటి స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టు కొని పార్టీని బలోపేతం చేయాలని, అదేవిధంగా కొత్తవారిని పార్టీలోకి తీసుకోవాలని, పంచాయతీ స్థాయిలో పార్టీని బలోపేతం చేయాలన్నారు. అన్ని కమిటీల ద్వారా పార్టీని పటిష్టం చేయడం పై దృష్టి పెట్టాలని గ్రామ కమిటీలకు మండల కమిటీ దిశ నిర్దేశం చేసింది. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు, పంచాయతీ పార్టీ అధ్యక్షులు, మండల అనుబంధ విభాగాల అధ్యక్షులు, ప్రధాన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 15న పాకాల, దామలచెరువులో పింక్ బస్ క్యాంపులు

పాకాల, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త



టీటీడీకి చెందిన తిరుపతి శ్రీ వెంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ (స్విమ్స్) ఆధ్వర్యంలో ఈ నెల 15న సోమవారం పాకాల మండల కేంద్రంలోని పిహెచ్సీతోపాటు దామలచెరువులోని గ్రామ సచివాలయం 1లో పింక్ బస్ క్యాంపులు జరుగనున్నాయని వైద్యాధికారులు డాక్టర్ బాబు అలెగ్జాండర్, డాక్టర్ రవిరామ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటలకు క్యాంపు ప్రారంభమవుతుందని, పరిసర ప్రాంతాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ క్యాంపునకు వచ్చేవారు తప్పనిసరిగా ఆధార్ కార్డు, ఫోన్ నంబరు తీసుకురావాలని తెలిపారు. స్విమ్స్ డైరెక్టర్ కమ్ వైస్ చాన్సలర్ డాక్టర్ ఆర్వీ కుమార్ ఆదేశాల మేరకు కమ్యూనిటి మెడిసిన్, విభాగాధిపతి డాక్టర్ కె.నాగరాజ్ పర్యవేక్షణలో ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ సహకారంతో తిరుపతి జిల్లాలో రెండు పింక్ బస్సుల ద్వారా క్యాన్సర్ పై అవగాహన కార్యక్రమాలు, మొబైల్ క్యాన్సర్ స్క్రీనింగ్ వేగవంతంగా జరుగుతున్నాయి. బిపి, షుగరు పరీక్షలతో పాటు పింక్ బస్సులో మహిళలు, పురుషులకు నోటి క్యాన్సర్ పరీక్షలు, మహిళలకు రొమ్ము క్యాన్సర్ నిర్ధారణకు మామోగ్రామ్, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నిర్ధారణ కోసం పాప్ స్మియర్ పరీక్షలను ఉచితంగా నిర్వహిస్తారు.

## ఇండోర్ బాక్సింగ్ హాల్ నిర్మాణానికి భూమిపూజ

తిరుపతి క్రీడ, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త



క్రీడల అభివృద్ధికి దాతలు ముందుకొచ్చి ప్రభుత్వం ప్రవేశపెట్టిన పీ3, పీ4 విధానం ద్వారా క్రీడాసదుపాయాల కల్పనకు కృషి చేయాలని శాప్ ఛైర్మన్ అనిమిని రవినాయుడు పిలుపునిచ్చారు. తిరుపతిలోని శ్రీ శ్రీనివాస స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో జూనియర్ ఛాంబర్ ఇంటర్నేషనల్ ఫౌండేషన్ తిరుపతి వారు శాప్ ఛైర్మన్ చొరవతో పీ4 విధానం ద్వారా ఇండోర్ బాక్సింగ్ హాల్ నిర్మించేందుకు ముందుకొచ్చారు. ఈ సందర్భంగా రూ.15 లక్షలతో నిర్మించనున్న ఇండోర్ బాక్సింగ్ హాల్ నిర్మాణానికి రాష్ట్ర యాదవ్ కార్పొరేషన్ ఛైర్మన్ జి. నర్సింహ యాదవ్ భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా నరసింహ యాదవ్ మాట్లాడుతూ పీ4 విధానం ద్వారా బాక్సింగ్ హాల్ నిర్మాణానికి జూనియర్ ఛాంబర్ ఇంటర్నేషనల్ వారు ముందుకురావడం హర్షణీయమని, మరింతమంది దాతలు ముందుకురావాలని ఆకాంక్షించారు. అనంతరం శాప్ ఛైర్మన్ మాట్లాడుతూ సీఎం చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు దాతలు ముందుకొచ్చి బాక్సింగ్ రింక్ ఏర్పాటుకు తోడ్పాటును అందించడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా జేసీఐ సభ్యులను వారిరువురూ సత్కరించారు. ఈ కార్యక్రమంలో జూనియర్ ఛాంబర్ ఇంటర్నేషనల్(జేసీఐ) కమిషన్ ఛైర్మన్ డా.ఎన్.బి.హర్షవర్ధన్ రెడ్డి, జేసీఐ జోన్ ప్రెసిడెంట్ టి.భరత్ కుమార్, జేసీఐ తిరుపతి ప్రెసిడెంట్ శేషసాయి, జేసీఐ అడ్మినిస్ట్రేటివ్ కమిటీ మెంబర్ జిఎల్.మనోహర్, జేసీఐ తిరుపతి ఫౌండేషన్ ఛైర్మన్ ఎమ్.భాస్కర్ నాయుడు, జేసీఐ జోన్ అధ్యక్ష, కార్యదర్శులుప్రమోద్‌కుమార్,రత్నశేఖర్, వి.దిలీప్ కుమార్, శంకర్, సోమయ్య, డీఎస్డీఓ శశిధర్ పాల్గొన్నారు.

## శ్రీ మూలస్థాన ఎల్లమ్మ ఆలయ చైర్మన్‌గా "మొక్కల చంద్రశేఖర్ రెడ్డి"

చంద్రగిరి, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త:



శ్రీ మూలస్థాన ఎల్లమ్మ ఆలయ చైర్మన్‌గా చంద్రగిరికి చెందిన టిడిపి నాయకుడు మొక్కల చంద్రశేఖర్ రెడ్డిని నియమిస్తూ ప్రభుత్వం శుక్రవారం ఉత్తర్వులు ఇచ్చింది. సత్యప్రమాణాలకు నెలవై కొలువుదీరిన అమ్మవారి ఆలయానికి జిల్లాలోనే విశిష్టస్థానం వుంది. గతంలో అమ్మవారి ఆలయ చైర్మన్‌గా పనిచేసిన చంద్రశేఖర్ రెడ్డికి సుధీర్ఘ విరామం అనంతరం మరోసారి అధికారికంగా నియామకం చేస్తూ శనివారం ధార్మిక పరిషత్, ఎండోమెంట్ విభాగం కార్యదర్శి ఉత్తర్వుల ఆధారంగా ట్రస్ట్ బోర్డు ఏర్పాటు చేసినట్లు అధికారికంగా సమాచారం ఇచ్చారు. ఆ మేరకు త్వరలోనే ట్రస్ట్ బోర్డు ఏర్పాటు కానున్నట్లు తెలిసింది.

## నేడు రాయలవారి కోటలో మధ్యాహ్నం వరకే ప్రవేశం

చంద్రగిరి, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త:

చంద్రగిరి రాయలవారి కోటలో ఆదివారం మధ్యాహ్నం 2 గంటల వరకు మాత్రమే సందర్శకులకు ప్రవేశం వుంటుందని జిల్లా కలెక్టర్ శనివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. భద్రతా కారణాల రీత్యా రాయలవారి కోటలో అమలు చేయబడుతున్న నిర్ణయాన్ని పర్యాటకులు గమనించి, సహకరించాలని కోరారు. తిరిగి సోమవారం ఉదయం యధాతథంగా పర్యాటకులను అనుమతించబడుతుందన్నారు.

## జాతర కమిటీ సభ్యులను సత్కరించిన పోలీసులు

రేణిగుంట, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త



శ్రీ కట్ట పుట్టలమ్మ జాతర కమిటీ సభ్యులను రేణిగుంట సబ్ డివిజన్ పోలీసులు శనివారం ఘనంగా సత్కరించారు. మూడు రోజులు జాతరలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిర్విఘ్నంగా నిర్వహించినందుకు సన్మానం చేశారు. రేణిగుంట డిఎస్పి శ్రీనివాసరావు ఆదేశాల మేర కు రూరల్ సీఐ మంజునాథరెడ్డి, రేణిగుంట అర్బన్ ఎస్ఐ నాగరాజు, గాజులమండ్యం ఎస్సై సుధాకర్ సిబ్బంది దేవాలయం ద్వారా కమిటీ చైర్మన్ పాడి రాజేంద్ర, కార్యదర్శి మోహన్, కార్యవర్గ సభ్యులు కేవీచలంపాటు రేణిగుంట మండల కరకంబాడి క్లస్టర్ ఇన్చార్జి బుజ్జి నాయుడు సన్మాన గ్రహీతల్లో ఉన్నారు.

**CHANGE OF NAME**

● I,KARNAM KAMALANADHAN (Old Name), R/at D.No: 19-10-35, New Indira Nagar, Tirupati Dist, AP. changed my name to **KARANAM KAMALANATHAN** S/O **KARNAM VELAYUDAM PILLAI.** Hence forth, I will be known as **KARANAM KAMALANATHAN** ( New Name).

## డంపింగ్ యార్డు సమస్య తీరుస్తాం : ఎమ్మెల్యే



సూళ్లూరుపేట, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త: సూళ్లూరుపేట మున్సిపాలిటీకి సంబంధించి ఇలుపూరు పంచాయతీ పరిధిలో ఏర్పాటు చేసిన డంపింగ్ యార్డు విషయమై గ్రామస్థుల నుంచి వస్తున్న వినతులను స్వీకరించి వాటిని పరిష్కరిస్తామని ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ అన్నారు. శనివారం ఆమె ఇలుపూరు పంచాయతీ పరిధిలోని కొన్నెంబట్టు గ్రామ సమీపంలో ఏర్పాటు చేసిన డంపింగ్ యార్డు స్థలాన్ని పరిశీలించారు. గ్రామస్థులు ఆమెతో మాట్లాడారు. తమ గ్రామంలో డంపింగ్ యార్డు వద్దని గ్రామస్థులు ఎమ్మెల్యేకి తెలిపారు. లక్ష్మీపురం, పెరిమిటిపాడు, కొన్నెంబట్టు గ్రామాలకు సంబంధించి ఈ ప్రాంతంలో ఉన్న చెరువు నీటిని ఉపయోగించుకుంటున్నామని తెలిపారు. ప్రస్తుతం ఏర్పాటు చేసిన డంపింగ్ యార్డుకు 10 ఎకరాలు కేటాయించారని, ఈ డంపింగ్ యార్డులో చెత్త వేస్తే చెరువునీరు కలుషితమయ్యే ప్రమాదం ఉందన్నారు. ఇప్పటికే లక్ష్మీపురం గ్రామంలో కొందరు ప్రజలు కిడ్నీ వ్యాధులతో బాధపడుతున్నారని, తిరిగి చెత్త వేయడంతో సాగునీరు, తాగునీటికి ఉపయోగించే చెరువు కలుషితమవుతుందని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో ఎమ్మెల్యే స్పందిస్తూ మీకు సమస్య ఉంటే ఇక్కడ ఎందుకు డంపింగ్ యార్డు ఏర్పాటు చేస్తాం. ఏదిఏమైనా ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేసానని నెలవల విజయశ్రీ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ గోపీనాథ్‌రెడ్డి, విఆర్ఓ రాజగోపాల్, మున్సిపల్ కమిషనర్ చిన్నయ్య, టీడీపీ నేతలు పాల్గొన్నారు.

# గూడూరు డివిజన్

## జాతర విజయవంతంగా జరిగింది : ఎమ్మెల్యే



వెంకటగిరి, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త: ఈనెల 10,11 తేదీలలో జరిగిన పోలేరమ్మ అమ్మవారి జాతర అందరి సహాయ సహకారాలతో విజయవంతంగా జరిగిందని ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ తెలిపారు. తెలుగు అత్యధిక గృహంలో ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. సాంప్రదాయ బద్ధంగా నిర్వహించామని చెప్పారు. ఈ సంవత్సరం జరిగిన జాతర లోటుపాట్లను వచ్చే సంవత్సరం సరిదిద్దుతామని చెప్పారు. పోలేరమ్మ అమ్మవారికి శాశ్వతంగా ఆదాయం వచ్చే విషయమై పరిశీలిస్తున్నట్లు చెప్పారు. ఏఎంసీ చైర్మన్ విశ్వనాథం మాట్లాడుతూ అమ్మవారి జాతరను ఎమ్మెల్యే విజయవంతంగా జరిగింది అని చెప్పారు. ఏర్పాటన్ని సంతృప్తిగా ఉన్నాయని తెలిపారు. మాజీ ఏఎంసీ చైర్మన్ రాజేశ్వరరావు, సీసీ నాయుడు, ఆలయం ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ మురళీకృష్ణ, ఆలయం ఈవో శ్రీనివాసులు రెడ్డి, సీఐ ఏవి రమణ, మండల పార్టీ అధ్యక్షులు చంద్రమోళి రెడ్డి, కోటేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎంవి రావు ఫౌండేషన్‌కు ప్రజాసేవ రత్న పురస్కారం



కోట, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త: మండలంలోని చెందోడు గ్రామానికి చెందిన విద్యా ప్రదాత దివంగత ముప్పవరపు వెంకటేశ్వర రావు, ఆదిలక్ష్మి పేరిట ఏర్పాటు చేసిన ఎంవి రావు ఫౌండేషన్‌కు జాతీయ స్థాయిలో ఉత్తమ పురస్కారం లభించింది. ఆ మేరకు శనివారం పల్నాడు జిల్లా చిలకలూరిపేటలో జయజయ సాయి ట్రస్టు వారి సౌజన్యంతో ప్రజాసేవ రత్న పురస్కారాన్ని ఆ సంస్థ ఛైర్మన్ లీలామోహన్, సెక్రటరీ విజయలక్ష్మిలు అందుకున్నారు. 2025 ప్రజాసేవరత్న అవార్డు ఎంవి రావు ఫౌండేషన్‌కు లభించింది. కుటుంబ సభ్యులు 2009లో ఎంవి రావు ఫౌండేషన్ ఏర్పాటు చేసి ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 10,500 కార్యక్రమాలను 2022 వరకు నిరంతరాయంగా నిర్వహించారు. ఆదిలక్ష్మికి వచ్చే ప్రభుత్వ పెన్షన్ ద్వారా నిస్వార్థంగా విద్య, వైద్యరంగాలతో పాటు విద్యార్థులకు చేయూత, ప్రతిభావంతులకు పురస్కారాలు అందజేసి ప్రశంసలు అందుకున్నారు. ఫౌండేషన్ నిర్వాహకులు రాజ్యలక్ష్మి, సుధారాణి, పద్మజ, సాంబశివరావులు కలిసి లీలామోహన్‌కృష్ణ, విజయలక్ష్మిలను అభినందించారు. ఈ కార్యక్రమంలో జయజయ సాయి ట్రస్టు ఛైర్మన్ పూసపాటి బాలాజీ, దత్తసాయి అన్నప్రసాదం ఛైర్మన్ రమేష్‌బాబు, చిలకలూరిపేట మార్కెటింగ్ కమిటీ ఛైర్మన్ కరిముల్లా, మున్సిపల్ ఛైర్మన్ రహంతుల్లా, డాక్టర్ సుష్మాలు వీరిని అభినందించారు.

## కోటలో అంబేడ్కర్ భవనాన్ని ఏర్పాటు చేయాలి



కోట, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త: మండల కేంద్రమైన కోటలో భారతరత్న, ప్రపంచ మేధావి డాక్టర్ బాబాసాహెబ్ అంబేడ్కర్ భవనం నిర్మాణం కోసం అనేక దశాబ్ధాలుగా ఎదురుచూస్తున్నా నేటికీ ఎవరూ పట్టించుకోలేదని దళిత సంఘాల నాయకులు మీజూరు మాధవ్, దాసరి సుందరం, పనబాక హేమంత్ అన్నారు. శనివారం గూడూరులో ఎమ్మెల్యే పాశం సునీల్‌కుమార్‌ను కలిసి వారు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పాల మల్లి, శ్రీనివాసులు, రాజగోపాల్, సూర్య, ప్రతాప్, నవీన్, అడ్వకేట్ అశోక్ కాంబ్లే, సురేష్, తేజ, కల్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## సిఎంఆర్‌ఎఫ్ చెక్కులు పంపిణీ



సూళ్లూరుపేట, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త: ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ చేతులు మీదుగా సిఎంఆర్‌ఎఫ్ చెక్కులను శనివారం లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో 30 మంది లబ్ధిదారులకు 22 లక్షల 59 వేల 799 రూపాయలను చెక్కుల రూపంలో అందజేశారు. ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రాష్ట్రంలో ప్రజల ఆరోగ్యం విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఫ్‌ఎస్‌పిఎస్ ఛైర్మన్ ఎజి కిషోర్, టిడిపి నేతలు తిరుమూరు సుధాకర్‌రెడ్డి, పి.మాధవనాయుడు, వేమసాని శ్రీనివాసులునాయుడు, నలబోయిన రాజసులోచనమ్మ, విజయలునాయుడు తదితరులు పాల్గొన్నారు.

## చెంగాళమ్మ నవరాత్రులకు ఎమ్మెల్యేకి ఆహ్వానం



సూళ్లూరుపేట, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త: శ్రీచెంగాళమాత పరమేశ్వరి దేవస్థానంలో ఈ నెల 22 నుంచి నిర్వహించనున్న శరన్నవరాత్రులకు విచ్చేసి అమ్మణ్ణి ఆశీస్సులు పొందాలని ఎమ్మెల్యే నెలవల విజయశ్రీకి ఆహ్వానం పలుకుతూ పత్రికను శనివారం అందజేశారు. దేవస్థానం అసిస్టెంట్ కమిషనర్ బి.ప్రసన్నలక్ష్మి, వేదపండితులు కలిసి ఎమ్మెల్యే స్వగృహానికి వెళ్లి ఆమెను మర్యాదపూర్వకంగా ఆహ్వానించారు.

## లోక్ అదాలత్‌లో 100 కేసులు రాజీ



వెంకటగిరి, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త : వెంకటగిరి కోర్టులో నిర్వహించిన లోక్ అదాలత్లో జూనియర్ సివిల్ జడ్జి విష్ణువర్మ 100 కేసులను రాజీ చేశారు. కేసుల్లో రాజీ పడినవారు కలిసిమెలిసి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## కేసులను రాజీ చేసుకుని ఆనందంగా ఉండండి



గూడూరు, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త: చిన్నచిన్న గొడవలతో కేసులు పెట్టుకుని సంవత్సరాలు తరబడి కోర్టు చుట్టూ తిరుగుతూ సమయాన్ని, డబ్బుని వృధా చేసుకోకుండా లోక్ అదాలత్ ద్వారా కేసులను రాజీ చేసుకొని ఇరువర్గాల వారు ఆనందంగా ఉండాలని సీనియర్ సివిల్ జడ్జి బి. రాజేష్ వెల్లడించారు. ఈ సందర్భంగా వారు కోర్టు ఆవరణలో జాతీయ లోక్ అదాల కార్యక్రమాన్ని నిర్వహించారు. గూడూరు పట్టణంలోని కోర్టు ఆవరణలో శనివారం జాతీయ మెగా లోక్ అదాలత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో సీనియర్ సివిల్ జడ్జి బి. రాజేష్ మాట్లాడుతూ కేసుల సత్వర పరిష్కారానికి లోక్ అదాలత్ ప్రతి మూడు నెలలకు ఒకసారి నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి బివి సులోచన రాణి, ఏపీపీ లక్ష్మినారాయణ, బార్ వైస్ ప్రెసిడెంట్ పి. హరి ప్రసాద్, న్యాయవాదులు పార్వతయ్య, కోటేశ్వరరావు, మహబూబ్ బాషా, పోలీసు, కోర్టు సిబ్బంది. కక్షిదారులు పాల్గొన్నారు.

## నాయకులకు అండగా ఉంటా ఎమ్మెల్యే



బాలాయపల్లి, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త: పార్టీ నాయకులు కార్యకర్తలకు అండగా ఉంటానని ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ తెలిపారు. మండలంలోని వెంగమాంబపురం గ్రామ ఐటీడీపి ఛాంపియన్ కోవి హరికృష్ణ ఇటీవల అనారోగ్యంతో మరణించినందున చిత్రపటానికి పూలమాలలు వేసి ఎమ్మెల్యే నివాళులర్పించారు. సర్పంచ్ చంచమ్మ, భర్త కోవి చంద్రయ్య నాయుడుని పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమములో బాలయపల్లి, యాచవరం పిఏసిఎస్‌ల అధ్యక్షులు సీసీ నాయుడు, రాయి సత్యం నాయుడు, మండల పార్టీ అధ్యక్షులు రాయి మస్తాన్ నాయుడు, గ్రామ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పాడిరైతుల అభ్యున్నతికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు : ఎమ్మెల్యే



గూడూరు, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త: పాడిరైతుల అభ్యున్నతికి ఎన్డీఏ ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతుందని ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ అన్నారు. శనివారం స్థానిక ఎమ్మెల్యే నివాసంలో పశుసంవర్ధకశాఖ ఆధ్వర్యంలో జాతీయ గాలి కుంటు వ్యాధి నివారణ టీకా కార్యక్రమం పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వానాకాలంలో పశువులకు గాలికుంటు వ్యాధి సోకే ప్రమాదం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో గుండాల లీలావతి, ఆరికట్ల బాలకృష్ణవ నాయుడు, డాక్టర్ సురేష్, డాక్టర్ శ్రీనివాసరావు, డాక్టర్ సుబ్రమణ్యం, డాక్టర్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## పశువులు,పేడ దిబ్బలు తొలగించాలని నోటీసులు



వాకాడు, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త: వాకాడు గొల్లపాలెం గ్రామంలో రోడ్డుకు ఇరువైపులా పశువులు పేడ దిబ్బలును తొలగించి శుభ్రం చేయాలని శనివారం వాకాడు పంచాయతీ అధికారులు నోటీసులు జారీ చేశారు. గొల్లపాలెం గ్రామంలో ప్రతి వీధిలో రోడ్డుకి ఇరువైపులా ఉన్న గృహాలు వారు రోడ్డులోని ఆవులు, బర్రెలు, మేకలు, గొర్రెలు వివిధ రకాలైన పశువులకు సంబంధించి రోడ్డులోనే పశువులను కట్టి వేయడంతో రోడ్డులోని అటు ఇటు వెళ్లే వాహనదారులు పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని సంబంధించిన పంచాయతీ అధికారులకు తెలియజేశారు. పశువుల యజమానులు వారం రోజుల్లోపు స్పందించకపోతే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. నోటీసులు అందజేసిన పంచాయతీ సిబ్బంది భీమేశ్వరావు, వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

## వైసిపి నుంచి టిడిపిలో చేరిన 20 కుటుంబాలు



చిల్లకూరు, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త : మండలంలోని తోణుకుమాల గ్రామ పంచాయతీలో బిసి నాయకులు మేకల కుమార్ ఆధ్వర్యంలో 20 కుటుంబాలు వైసీపీ నుండి తెలుగుదేశం పార్టీలో చేరారు. అదే విధంగా బోధనం గ్రామ పంచాయతీలో సురనేని రామచంద్రరావు ఆధ్వర్యంలో బోధనం గ్రామ సర్పంచ్ పారిచర్ల నాగలక్ష్మి, 20 కుటుంబాలు గూడూరు శాసనసభ్యులు పాశం సునీల్ కుమార్ ప్రముఖ పారిశ్రామికవేత తానంకి నానాజీ జిల్లా ఆధ్వర్యంలో పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో దువ్వూరు రాజశేఖర్ రెడ్డి, మేకల కుమార్, అన్న మునిశేఖర్, కొండా రాంచంద్రారెడ్డి, చాకిరి యశ్వంత్, మరి కొంత మంది టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాదంలో కార్మికుడు మృతి

గూడూరు, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త: గూడూరు రూరల్ పరిధిలోని ఓ పరిశ్రమలో అగ్నిప్రమాదం చోటు చేసుకొని ఒకరు మృతి, 9 మందికి గాయాలైన సంఘటన చోటుచేసుకుంది. గూడూరు రూరల్ సి.ఐ, కిషోర్ బాబు వివరాల మేరకు ఫ్యాక్టరీలో జింక్ పాట్ ప్రదేశంలో ఒక్కసారిగా మంటలు వ్యాపించడంతో ప్రమాదం జరిగిందన్నారు. మృతుడు ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి చెందిన ఆదిత్య (25)గా గుర్తించామన్నారు. సంఘటన స్థలాన్ని తహశీల్దార్ ప్రసాద్, రూరల్ సిఐ కిషోర్ బాబు పరిశీలించారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

## మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ మానుకోవాలి

**మాజీ మంత్రి ఆర్.కె.రోజా**



పుత్తూరు (నగరి), సెప్టెంబరు 13 ప్రభాతవార్త : వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ హయాంలో జగన్మోహనరెడ్డి నెలకొల్పిన మెడికల్ కాలేజీలను ప్రస్తుత కూటమి ప్రభుత్వం ప్రైవేటీకరణ చేయడం దారుణమని పర్యాటక శాఖ మాజీ మంత్రి ఆర్.కె.రోజా అన్నారు. అట్టర్ ఫ్లాప్ అయిన సూపర్ సిక్స్‌ను సూపర్ హిట్ అని సొంత డబ్బా కొట్టుకోవడంపై శనివారం నగరిలోని తన కార్యాలయంలో ఆమె మీడియాతో మాట్లాడారు. తన పాలనలో ఏనాడైన ఒక్క మెడికల్ కాలేజీ ప్రారంభించలేని చంద్రబాబునాయుడు జగన్ నెలకొల్పిన కాలేజీలను ప్రైవేటు వ్యక్తులకు దారాధత్తం చేస్తున్నారని ఆరోపించారు. జగన్ 15 మెడికల్ కాలేజీలకు అనుమతి తెస్తే అందులో 5 కాలేజీలు ప్రారంభించారని తెలిపారు. ప్రస్తుతం నిర్మాణంలో వున్న మిగిలిన కాలేజీలు పూర్తి చేయకుండా ప్రైవేటుపరం చేస్తున్నారన్నారు. లక్షల కోట్లు విలువ చేసే మెడికల్ కాలేజీలను పప్పుబెల్లాల్లా పంచిపెడుతున్నారన్నారు. జగనన్న దీనిని ప్రశ్నిస్తే ప్రజలకు నిజాలు చెప్పకుండా మంత్రులను జగన్‌పైకి ఉసిగొల్పుతున్నారని తెలిపారు. హోం మంత్రి ప్రెజెంటేషన్ చూస్తుంటే...అది ఫ్రస్టేషన్‌లా కనిపిస్తోందన్నారు. ఇప్పటికే రూ. 1.90 లక్షల కోట్లు అప్పు చేసినా కూడా కేవలం రూ. 5000 కోట్లు ఖర్చయ్యే మెడికల్ కాలేజీలను ఎందుకు పూర్తి చేయలేకపోతున్నారని ప్రశ్నించారు. అనంతపురంలో పేదవారి కోసం జగన్ మెడికల్ కాలేజీ తీసుకువస్తే దాని ప్రైవేటీకరణకు మంత్రి సవిత సంతకం పెట్టడం సిగ్గు చేటన్నారు. జగన్ తెచ్చిన కాలేజీలు ప్రారంభమైతే ఎంతో మంది పేద విద్యార్థులకు వైద్య విద్యను అభ్యసించేందుకు వీలు వుండేదన్నారు. ఇక వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు యూరియా విషయంలో రైతులను ముప్పతిప్పలు పెడుతున్నా రన్నారు. యూరియా లేకపోతే ఆత్మహత్య చేసుకుంటానని ఒక రైతు వీడియో పెట్టే పరిస్థితి వచ్చిందంటే అందుకు అచ్చెన్నాయుడు సిగ్గుపడాలన్నారు. చంద్రబాబు, లోకేష్‌ను మెప్పించేందుకు మంత్రులకు భజన చేయడానికే సమయం సరిపోతోందని ఎద్దేవా చేశారు. మంత్రులు సక్రమంగా వుంటే విజయవాడ ఎందుకు మునిగిపోతుంది ? రైతులు ఆత్మహత్యలు ఎందుకు చేసుకుంటారు ? మెడికల్ కాలేజీలు ప్రైవేటుపరం ఎందుకవుతాయి అని ప్రశ్నించారు. ప్రజలకు మంచి చేయాలనే ఉద్దేశ్యం చంద్రబాబుకు, పవన్‌కు లేదన్నారు. వైద్య విద్యను అభ్యసించే విద్యార్థులను భవిష్యత్‌ను దృష్టిలో వుంచుకుని మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ మానుకోవాలని హితవు పలికారు.

## అమ్మవారి సేవలో కేంద్ర ఆర్థికశాఖ మంత్రి





తిరుచానూరు, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త: తిరుచానూరు పద్మావతి అమ్మవారిని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ పాల్గొన్నారు. వీరిని తిరుపతి బిజెపి నాయకులు భాను ప్రకాష్ రెడ్డి ఆధ్వర్యంలో కేంద్రమంత్రికి చిత్రపటాన్ని అందించి ఘనంగా స్వాగతించారు. అనంతరం తిరుపతి జెఇఒ వీరబ్రహ్మం అర్చకులు ఘనంగా స్వాగతించి దర్శనం ఏర్పాట్లు చేశారు. ముందుగా ధ్వజస్తంభాన్ని నమస్కరించి తర్వాత అమ్మవారి ప్రత్యేక దర్శనంలో పాల్గొన్నారు. అనంతరం ఆశీర్వాదం జెఇఒ తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు గుండాల గోపీనాథ్ రెడ్డి, చంద్రారెడ్డి, అజయ్ కుమార్, వరప్రసాద్,ముని సుబ్రహ్మణ్యం, కవిత,రామ్ కుమార్ జగదీశ్వర్ నాయుడు, ఆలయ అధికారులు డిప్యూటీ హరింద్రనాథ్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

**అమ్మవారిని దర్శించిన ఏపీ అడ్వకేట్ జనరల్ డి.శ్రీనివాస్**

పద్మావతి అమ్మవారిని ఆంధ్రప్రదేశ్ అడ్వకేట్ జనరల్ డి శ్రీనివాసులు శనివారం తన కుటుంబంతో కలిసి దర్శించుకున్నారు.

## కాణిపాకంలో ఆకట్టుకున్న ప్రత్యేకాలంకరణ





కాణిపాకం, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త: కాణిపాకం దేవస్థానంలో జరుగుతున్న స్వామివారి బ్రహ్మోత్సవాలలో భాగంగా శనివారం జరిగిన పుష్పపల్లకిసేవ సందర్భంగా ఆలయంలో చేపట్టిన విశేషాలంకరణ భక్తులను ఎంతో ఆకట్టుకుంది. పుష్పపల్లకిసేవ సందర్భంగా ప్రధాన ఆలయాన్ని వివిధ రకాల స్వదేశీ, విదేశీజాతి పుష్పాలతో శోభాయమానంగా చక్కగా అలంకరి ంచారు. ఈసందర్భంగా నూతన ప్రధాన ఆలయం, బంగారు ద్వజస్థంభం, గర్భాలయం, అంత్రాలయం, అర్ధమండపం, ఆన్వేటి మండపం, సుపథమండపం, అలంకార మండపంలను వివిధ రకాల పుష్పాలు, మామిడితోరణాలు, అరటిచెట్లుతో సర్వాంగసుందరంగా అలంకరించారు. ముఖ్యంగా బంగారుధ్వజ స్థంభంకు చేసిన ప్రత్యేకాలంకరణ మరింత ఆకర్షణగా నిలిచింది. అలాగే ప్రధాన ఆలయంలోని అంత్రాలయం, అర్థమండపంలను పలు రకాల పత్రాలు, పుష్పాలతో అద్భుతంగా అలంకరించారు.

## శ్రీకాళహస్తీశ్వరాలయంలో ప్రముఖులు





శ్రీకాళహస్తి,సెప్టెంబర్ 13 ప్రభాతవార్త : శ్రీకాళహస్తీశ్వరాలయంలో శనివారం ఓ వైపు భక్తుల తాకిడి మరో వైపు అ తిథులతో కిట కిట లాడింది. చాలా కాలం తరువాత శ్రీకాళహస్తీశ్వ రాలయంలో 25వేల మంది భక్తులు దర్శించుకున్నట్లు ప్రకటించారు. రికార్డు స్థాయిలో రాహుకేతుదోష నివారణ పూజలు 5వేలకు పైగా జరిగాయి. ప్రత్యేక దర్శన టిక్కెట్లు కొనుగోలు చేసి దర్శించుకున్న వారు సుమారు 7వేల మంది ఉన్నారు. కాగా కర్నాటక హైకోర్టు జడ్జి జస్టిస్ బసవరాజ్ మధ్యప్రదేశ్‌కు చెందిన ఎంపి మాయా నోరోలియా కర్నాకటకు చెందిన ఎంపి నారాయణ కొరగప్ప కుటుంబసభ్యులతో హాజరయ్యారు. వారికి ఏఇఓలు మోహన్, విద్యాసాగర్‌రెడ్డి, ఎపిఆర్ఓ రవి,శేఖర్,లు స్వాగతం చెప్పారు. యూనియన్ బ్యాంకు మేనేజర్లు శేఖర్‌రెడ్డి, హరికృష్ణ, మార్కెటింగ్ మేనేజర్ యోగానంద్‌లు స్వాగతం పలికారు.

## మార్షెస్ ప్రధాని రాక సందర్భంగా కట్టుదిట్టమైన ఏర్పాట్లు



రేణిగుంట, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త : మార్షెస్ ప్రధాని నవీన్ చంద్ర రాంగులం భారతదేశ పర్యటన నిమిత్తం రేణిగుంట విమానాశ్రయం నందు విమానాశ్రయ పరిసర ప్రాంతాలు, ఆయన పయనించే మార్గంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ జిల్లా రెవిన్యూ, పోలీసు, విమానాశ్రయ, ఇతర వివిధ శాఖల అధికారులతో శనివారం ముందస్తు భద్రత చర్యల పట్ల అత్యవసర సమావేశం నిర్వహించారు. ఆయన ఈనెల 15వ తేదీ తిరుపతి రూరల్ మండలం బ్రహ్మ ఋషి ఆశ్రమాన్ని సందర్శించి అనంతరం తిరుమల శ్రీవారి దర్శనం చేసుకోనున్నారు. పర్యటనలో ఆయన భద్రతకు ఎలాంటి లోటు లేకుండా కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ భద్రత సమీక్ష సమావేశంలో అధికారులను ఆదేశించారు. సమావేశంలో శ్రీకాళహస్తి ఆర్డిఓ భాను ప్రకాష్ రెడ్డి, తిరుపతి ఆర్డీవో రామ్మోహన్, ఎయిర్పోర్ట్ డైరెక్టర్ భూమి నాదం, రేణిగుంట తహసిల్దార్ చంద్రశేఖర్ రెడ్డి, డీఎస్పీ శ్రీనివాసరావు, విమానాశ్రయ, జిల్లా వివిధ శాఖల అధికారులు ఉన్నారు.

## విశ్వంకు ప్రతిష్టాత్మక జాతీయ పురస్కారం




తిరుపతి విద్య, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త: విశ్వం సైనిక్ నవోదయ కోచింగ్ ఇన్సిట్యూట్ కు "బెస్ట్ కోచింగ్ ఇన్సిట్యూట్ ఆఫ్ ది ఇయర్ 2025" ప్రతిష్టాత్మక జాతీయ అవార్డు లభించింది. ఈ మేరకు శనివారం బెంగుళూరు వేదికగా జరిగిన భారతీయ శిక్షణ రత్న అవార్డులు 2025 కార్యక్రమంలో భాగంగా ఈ వార్డును ఆ సంస్థ ప్రతినిధులు మాజీ సుప్రింకోర్టు న్యాయమూర్తి సంతోష్ హెగ్డే,ప్రముఖ విదాయవేత్త రంజన రజోర శర్మ చేతుల మీదుగా విశ్వం విద్యాసంస్థల డైరెక్టర్ ఎన్ విశ్వ చందన్‌రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో కర్ణాటక మంత్రి హెచ్ అంజనేయ, ఆధ్యాత్మిక నాయకులు డాక్టర్ మలయ శాంతముని,నటుడు చేతన్ కుమార్ పాల్గొని విశ్వం విద్యా సంస్థలకు అభినందనలు తెలిపారు.

## మనిషి జన్మ నూరేళ్ళు...ఆదిశగా వాహన డ్రైవర్లు నడుచుకోవాలి



తిరుపతి కలెక్టరేట్, సెప్టెంబరు 13 ప్రభాతవార్త : మనిషి జన్మ నూరేళ్ళు అని, ఆదిశగా వాహన డ్రైవర్లు నడుచుకోవాలని జిల్లా ప్రాంతీయ రవాణాశాఖాధికారి కొర్రపాటి మురళీ మోహన్ తెలియజేశారు. కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ సూచనలు, సలహాలు మేరకు జిల్లాలోని వాహన డ్రైవర్లతో రవాణాశాఖ అధికారులు కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలో సమావేశం నిర్వహించారు. కొర్రపాటి మురళీ మోహన్ మాట్లాడుతూ డ్రైవర్లు క్రమశిక్షణ విధేయత, అంకిత భావంతో సురక్షితమైన డ్రైవింగ్ చేయాలని, మహిళా ప్రతినిధుల ప్రతిష్టకు భంగం కలగకుండా చూడాలని ఆదేశాలు జారీ చేశారు. రోడ్డు భద్రతా నియమాలు, ప్రమాణాలను విధిగా పాటించడం ద్వారా ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వ ప్రతిష్ట నిలబడి సదస్సు విజయవంతం కావాలని డ్రైవర్లకు స్పష్టమైన మార్గదర్శకత్వం అందించారు. మోటార్ వాహనాల తనిఖీ అధికారి అతికా నాజ్ మాట్లాడుతూ మహిళా సాధికారతకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి, ప్రత్యక్ష సేవలందించడంలో ఒక మహిళగా గర్వంతో పాల్గొంటున్నామని హర్షం వ్యక్తం చేశారు.

## లోక్ సభ స్పీకర్‌కు ఘన స్వాగతం









రేణిగుంట, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త : లోక్ సభ స్పీకర్ ఓం బిర్లాకు రేణిగుంట విమానాశ్రయంలో శనివారం రాత్రి ఘన స్వాగతం లభించింది. జాతీయ మహిళా సాధికారత సదస్సులో పాల్గొనడానికి శనివారం రాత్రి ప్రత్యేక విమానంలో ఆయన రేణిగుంట విమానాశ్రయం చేరుకున్నారు. విమానాశ్రయంలో ఆయనకు ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ అయ్యన్నపాత్రుడు, డిప్యూటీ స్పీకర్ రాఘు రామకృష్ణరాజు జిల్లా కలెక్టర్, చిత్తూరు ఎస్పీ , శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి, చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్, తిరుపతి పార్లమెంట్ సభ్యులు గురుమూర్తి,వరంగల్ పార్లమెంటు సభ్యులు కడియం కావ్య, టీటీడీ బోర్డు మెంబర్ భాను ప్రకాష్ రెడ్డి, డిప్యూటీ మేయర్ ఆర్ సి మునికృష్ణ, శ్రీకాళహస్తి ఆర్డిఓ భాను ప్రకాష్ రెడ్డి, ద్వామా పిడి శ్రీనివాస ప్రసాద్, రేణిగుంట తహసిల్దార్ చంద్రశేఖర్ రెడ్డి, రేణిగుంట డీఎస్పీ శ్రీనివాసరావు పలువురు ప్రజాప్రతినిధులు అధికారులు ఆయనకు స్వాగతం పలికిన వారిలో ఉన్నారు. అనంతరం ఆయన విఐపి మార్గం నుండి ప్రత్యేక భద్రత నడుమ తిరుపతి బయలుదేరి వెళ్లారు.

## ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో... భక్తులకు సేవలందాలి

**-శ్రీవారిసేవకుల సేవలపై ఈఓ సింఘాల్ తనిఖీలు**

తిరుమల,సెప్టెంబర్ 13ప్రభాతవార్తప్రతినిధి: ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వినియోగించి భక్తులకు మెరుగైన సేవలందించాలని టిటిడి ఈఓ అనిల్‌కుమార్ సింఘాల్ తెలిపారు. రియల్‌టైమ్‌లో వ్యక్తుల గుర్తింపు,వారి కదలికలపై నిఘా కోసం ఇది ఎంతగానో దోహదపడుతుందన్నారు. టిటిడి ఈఓగా రెండవసారి బాధ్యతలు చేపట్టిన సింఘాల్ శనివారం ఉదయం తిరుమలలో వైకుంఠమ్ 2 క్యూకాంప్లెక్స్ క్యూలైన్లు, లగేజీ కౌంటర్‌లను, శ్రీవారిసేవకుల సేవలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. క్యూలైన్లో భక్తులతో మమేకమై అందుతున్న సేవలు, సౌకర్యాలు గురించి అడిగి తెలుసుకున్నారు.




**స్వయంభు శ్రీకాణిపాక వరసిద్ధి వినాయకస్వామివారి దేవస్థానము**

కాణిపాకం(గ్రామం)- ఐరాల మండలము, చిత్తూరు జిల్లా, (ఆం.ప్ర)

ఆర్.సి.నెం.ఎ1/2417/2025,తేది:11-09-2025

స్వయంభు శ్రీవరసిద్ధి వినాయకస్వామి దేవస్థానమునకు సంభందించిన ఈక్రింద తెలిపన ఐటములకు ఇ-టెండర్, సీల్డ్ టెండరు మరియు బహిరంగ వేలము తేది:23-09-2025వ తేదీ ఉదయము 11.00 గంటలకు కార్యనిర్వహణాధికారి స్వయంభు వరసిద్ధి వినాయకస్వామి దేవస్థానము కార్యాలయము నందు నిర్వహించబడును.

**స్వల్పకాలిక ఇ-టెండరు, సీల్డ్ టెండరు మరియు బహిరంగవేలము**

| క్రమసంఖ్య | ఐటమ్ వివరములు | కాలపరిమితి | చెల్లించవలసిన ధరావత్తు రూ. |
|---|---|---|---|
| 1. | భక్తుల వాహనములు శుభ్రపరచుకొను లైసెన్స్ హక్కు (4వ పిలుపు) | 01-10-2025 నుండి 30-09-2026 వరకు (1సంవత్సరము) | రూ.1,00,000/- |
| 2. | వాహనపూజ స్థలము వద్ద క్యాంటీన్ లైసెన్స్ హక్కు (4వ పిలుపు) | 01-10-2025 నుండి 30-09-2026 వరకు (1సంవత్సరము) | రూ.1,00,000/- |
| 3. | అన్నదానం ఎదురుగా సాంప్రదాయ వస్త్రములు విక్రయించుకొను లైసెన్స్ హక్కు (2వ పిలుపు) | 25-09-2025 నుండి 24-09-2025 వరకు (1సంవత్సరము) | రూ.2,00,000/- |

ఆసక్తి గల వారు 2వ కాలము నందు తెలిపిన ఐటమ్‌లకు 4వ కాలములో సూచించిన ధరావత్తు మొత్తమును ఆన్‌లైన్ ద్వారా ధరావత్తు చెల్లించి ఇ-టెండరు నందు పాల్గొనవలెను. మరియు డిడిల ద్వారా ధరావత్తులు చెల్లించి సీల్డ్ టెండరు మరియు బహిరంగ వేలములో పాల్గొనవలెను. 2) వ నె.1 నుండి 3వరకు గల ఐటములకు ఇ-టెండరు, సీల్డ్ టెండరు మరియు బహిరంగ వేలము నిర్వహించబడును. 3).ఎ) సీల్డ్ టెండరు షెడ్యూల్డ్ ఖరీదు రూ. 2000/-లు అదనముగా జీఎస్‌టీ 12 శాతం మొత్తము రూ.2,000+రూ.240=2,240/-.బి) సీల్డ్ టెండరు షెడ్యూల్డ్ కొరకు ధరఖాస్తు స్వీకరణ తేదీ:14-09-2025 నుండి 21-09-2025 వరకు ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు. సి). సీల్డ్ టెండరు షెడ్యూల్డ్ పొందు తేదీ మరియు సమయము 2209-2025 ఉదయం 10 గంటల నుండి ధరఖాస్తు వెంట సాయం త్రం 5 గంటల వరకు.డి) సీల్డ్ టెండరు షెడ్యూల్డ్ బాక్సునందు ధాఖలు చేయు చివరి తేదీ మరియు సమయము ది.23-09-2025 ఉదయం 10.30 గంటల నుండి 11 గంటల వరకు ధరఖాస్తు వెంట టెండరు షెడ్యూల్‌నకు సంభందించిన ఒరిజినల్ డిమాండ్ డ్రాఫ్టు, ఆధార్‌కార్డు, జీఎస్‌టీ రిజిస్ట్రేషన్ మరియు పాన్‌కార్డు నకలు పత్రములు సమర్పించవలెను. అట్లు సమర్పించని యెడల సదరు ధరఖాస్తు తిరస్కరించబడును.4) బిడ్ డాక్యుమెంట్ డౌన్ లోడ్ చేసుకొను ప్రారంభ తేదీ 14-09-2025 నుండి 22-09-2025 మధ్యాహ్నం 2.00 గంటల వరకు.బిడ్ డాక్యుమెంట్ సమర్పించుటకు చివరి తేదీ 22-09-2025 సాయంత్రం 3 గంటల వరకు మాత్రమే. టెక్నికల్ బిడ్ తెరుచు తేదీ 22-09-2025 సాయంత్రం 4 గంటలకు.ఫ్రైస్ బిడ్ తెరుచు తేదీ 23-09-2025 ఉదయం 11 గంటలకు. బహిరంగ వేలము తదుపరి ఇ-టెండర్లు మరియు సీల్డ్ టెండర్లు తెరువబడును. బహిరంగ వేలము తేదీ: 23-09-2025 ఉదయం 11 గంటలకు. ఇ-టెండరు సీల్డ్ టెండరు మరియు బహిరంగ వేలము ద్వారా వచ్చిన టెండర్లును పరిశీలించి మాత్రమే పరిగణలోకి తీసుకొనబడును.హెచ్చుపాట టెండరుదారుడు హెచ్చుపాట మొత్తమును జీఎస్‌టీ 18%తో పాటు టెండరు జరిగిన రోజు సాయంత్రం 5.00 గంటలలోపు దేవస్థానమునకు చెల్లించవలెను. ఇతర వివరములకు www.tender.apeprocurement.gov.in లో apendowments marketing నందు చూడవలెను. మరియు కార్యాలయ ఫోన్ నెం.9963663518, 7382446489, 7989650069 ల నందు సంప్రదించి వివరములు తెలుసుకొనవచ్చును.

స్వామివారి సేవలో

సం/- కె.పెంచల కిషోర్

కార్యనిర్వహణాధికారి మరియు ప్రత్యేక ఉప కలెక్టర్